Visit us @ www.sooryasena.com
RNI. No.: TELTEL/2023/85598

# సూర్యసేన

2nd YEARS ANNIVERSARY CELEBRATION

మా అక్షరం ప్రజల మార్పు కోసం
తెలుగు దిన పత్రిక

Published from: Nalgonda - Hyderabad - Warangal - Khammam - Karimnagar - Mahabubnagar - Vijayawada - Guntur - Kurnool

శుక్రవారం FRIDAY || 01.08.2025 || నల్గొండ NALGONDA || సంపుటి (Volume): 2 సంచిక (Issue) : 333 || పేజీలు (Pages) : 8 వెల (Rs.) : 2/- || ఎడిటర్: పాల్వాయి జానయ్య Editor: Palvai Janaiah




## సీఎం రేవంత్‌కు బిగ్ రిలీఫ్...



హైదరాబాద్, జూలై, 31 (సూర్యసేన ప్రతినిధి): సీఎం రేవంత్ రెడ్డి కి భారీ ఊరట లభించింది. ఆయనపై ఉన్న రెండు కేసుల ను ప్రజాప్రతినిధుల కోర్టు కొట్టివేసింది. నల్గొండ 2 టౌన్ పోలీస్ స్టేషన్, కౌడిపల్లి పీఎస్‌లో నమోదైన కేసులను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. రేవంత్ రెడ్డి టీపీసీసీ చీఫ్ గా ఉన్న సమయంలో ఆయనపై రెండు కేసులు నమోదయ్యాయి. 2021లో కాంగ్రెస్ చేపట్టిన ఆందోళనలు, నిరసనల సమయంలో ఈ కేసులు నమోదు చేశారు. ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు చేస్తూ ర్యాలీలు నిర్వహించగా.. ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించారని, అనుమతులు లేకుండా బహిరంగ సభలు నిర్వహించారని ఫిర్యాదులు అందాయి. ఈ కేసుకు సంబంధించి ఈ నెల 26న నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో సీఎం రేవంత్ నేరుగా విచారణకు హాజరయ్యారు. ప్రభుత్వ వాదనలతో పాటు రేవంత్ తరఫు న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం కోర్టు కేసును 31వ తేదీకి వాయిదా వేయగా తగిన ఆధారాలు సమర్పించడంతో రెండు కేసులను న్యాయస్థానం కొట్టివేసింది.

## విద్యుత్ రంగంలో సంస్కరణలకు... సీఎం ఆదేశాలు

హైదరాబాద్, జూలై, 31 (సూర్యసేన ప్రతినిధి): రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలను సమర్థంగా మార్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ రంగాన్ని పునఃవ్యవస్థీకరించేందుకు అవసరమైన సంస్కరణలను చేపట్టాలని, ఇందులో భాగంగా కొత్తగా ఒక ప్రత్యేక డిస్కమ్ (డిస్ట్రిబ్యూషన్ కంపెనీ)ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



2వ పేజీ లో...

## ఇరిగేషన్ భూముల్లో సౌరకాంతులు

హైదరాబాద్, జూలై, 31 (సూర్యసేన ప్రతినిధి): రాష్ట్రవ్యాప్తంగా నీటిపారుదల శాఖ భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు చేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని, ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావే శంలో కూడా ఈ అంశంపై చర్చించినట్లు నీటిపారుదల శాఖ లమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం సచివాలయంలో నీ టిపారుదల శాఖ భూములు, వాటి ఆక్రమణల అంశంపై నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్,ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు, ఇంజినీర్ ఇన్ చీఫ్(ఈఎన్సీ) అంజద్ హుస్సేన్, ఇంజినీర్ ఇన్ చీఫ్(అడ్మినిస్ట్రేషన్) రమేష్ బాబు, వాలంతరి డైరెక్టర్ జెనరల్ అనిత, హైడ్రా ఎస్పీ అశోక్ తదితరులతో మంత్రి ఉత్తమ్ సమావేశాన్ని నిర్వహించారు.

**భూములకు కంచె ఏర్పాట్లు**

ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ పరిధిలో ఉన్న భూముల పరిరక్షణకు అత్యవసర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే అన్యాక్రాంతం అయిన భూములను యుద్ధప్రాతిపదికన స్వాధీనం చేసుకుని వాటి చుట్టూ కంచె నిర్మాణాలను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. కోర్టు కేసులు ఎదుర్కొంటున్న




భూములను న్యాయస్థానాల్లో గెలిచేందుకు ప్రత్యేక సీనియర్ న్యాయవాది నియామకం చేస్తామన్నారు. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ఉన్న ఎంతో వి లువైన వాలంతరి, టిజిఇఆర్‌ఎల్‌భూముల్లో ఉ న్న ఆక్రమణలను తొలగించేందుకు కార్యచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు.

## 3 నెలల్లో తేల్చండి


హైదరాబాద్, జూలై, 31 (సూర్యసేన ప్రతినిధి): రాష్ట్రంలో పార్టీ మారిన ఎంఎల్‌ఎలపై అనర్హత వేటు పిటిషన్లపై సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. తీర్పు వచ్చిన మూడు నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ని సిజె ఐ జస్టిస్ బి.ఆర్ గవాయ్ నేతృత్వంలోని ధ ర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. అంతకు మించి సమయం తీసుకోవద్దని సుప్రీం సూ చించింది. పార్టీ మారిన ఎంఎల్‌ఎలపై న్యా యస్థానమే అనర్హత వేటు వేయాలన్న విజ్ఞప్తిని సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది.

2వ పేజీ లో...



## రేపటి నుంచి టీచర్ల పదోన్నతులు

హైదరాబాద్, జూలై, 31 (సూర్యసేన ప్రతినిధి): రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతులకు సంబంధించిన షె డ్యూల్ వెలువడింది. శనివారం(ఆగస్టు 2) నుం చి ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ ప్రారం భం కానుంది. ఆగస్టు 11 వరకు దీనిని పూర్తి చే యాలని నిర్ణయించింది. మొత్తం 10 రోజుల్లో టీ చర్ల ప్రమోషన్ల పూర్తి కానున్నాయి. ఈ నెల 2వ తేదీన గ్రేడ్ 2 గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు పోస్టుల ఖాళీల వివరాలు, స్కూల్ అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ టీచర్ల సీజియారిటీ జాబితాను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతారు. 3వ తేదీన సీనియారిటీ జాబితాపై అభ్యంతరాలు స్వీకరించి 4,5 తేదీలలో తుది సీనియారిటీ జాబితాను ఖరారు చేస్తారు. ఈ నెల 6వ తేదీన గ్రేడ్ 2 గెజిటెడ్ హెడ్ మాస్టర్ల పదోన్నతులకు స్కూల్ అసిస్టెంట్లు వెబ్ ఆప్షన్ల నమోదు కు అవకాశం కల్పించారు. అదేరోజున వెబ్ ఆప్షన్లలో సవరణకు అవకాశం ఇచ్చారు.



## భారత్‌ది డెడ్ ఎకానమీ

వాషింగ్టన్ జూలై, 31 (సూర్యసేన ప్రతినిధి): భారత్, రష్యాలవి డెడ్ ఎకానమీల ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యనించారు. ఇప్పటికే క్షీణించిన ఈ ఆర్థిక వ్యవస్థలను మరింత పతనానికి దిగజార్చుతున్నారని ఆరోపించారు. భారత దిగుమతులపై 25 సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రకటించిన వి షయం తెలిసిందే. రష్యానుంచి భారీగా చమురును దిగుమతి చేసుకొంటూ ఉండడమే దీనికి కారణము కూడా ట్రంప్ ప్రకటించారు. తాజా గా ఆయన భారత్, రష్యాలనుద్దేశిస్తూ మరిన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియాలో దీనికి సంబంధించి ఒక పోస్టు పెట్టారు. రష్యాతో భారత్ ఎ లాంటి వాణిజ్య సంబంధాలు పెట్టుకున్నా తనకు సంబంధం లేదన్నారు. అయితే ఆ దేశా లు వారి మృత ఆర్థిక వ్యవస్థలను మరింత పతనానికి తీసుకు వెళ్తున్నాయని వ్యాఖ్యానించా రు. అంతేకాదు తాము భారత్‌తో చాలా తక్కు వ వ్యాపారం చేస్తున్నామన్నారు. ఎందుకంటే భారత్ అత్యధికంగా సుంకాలు విధిస్తోందని ఆరోపించారు.

2వ పేజీ లో...



## ప్రజ్ఞా సింగ్ ఠాకూర్ నిర్దోషి

ముంబై, జూలై, 31 (సూర్యసేన ప్రతినిధి): దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2008 నాటి మాలెగావ్ పే లుళ్ల కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న బిజెపి మాజీ ఎంపి ప్రజ్ఞాసింగ్ ఠాకూర్, లెఫ్టినెంట్ కల్నల్ ప్రసాద్ పు రోహిత్ సహా మొత్త ఏడుగురు నిందితులనునిర్దోషులుగా ప్రకటిస్తూ ముం బయి ఎన్‌ఐఏ ప్రత్యేక కోర్టు గురువా రం తీర్పు ఇచ్చింది. ఒదితులకు వ్యతిరేకంగా ఎలాంటి నమ్మదగ్గ, బలమైన సాక్ష్యాధారాలు లేవంటూ కోర్టు వారి ని నిర్దోషులుగా ప్రకటించింది. ఉ గ్ర వాదానికి మతం లేదని, ఏ మతం కూ డా హింసను ప్రోత్సహించదని కోర్టు అంటూ, కేవలం ఊహాగానాలు, నైతి క ఆధారాల ఆధారంగా శిక్షించలేమ ని కోర్టు పేర్కొంది.



2వ పేజీ లో...

## వీరాంజనేయ స్వామిని దర్శించుకున్న మంత్రి పొంగులేటి

గంపలగూడెం జూలై, 31 (సూర్యసేన ప్రతినిధి): తెలంగాణ పక్క రాష్ట్రమైన ఏపీ లోని తిరువూరు నియోజకవర్గ గంపలగూడెం మండలం మేడూరు గ్రామంలో ఉన్న అతి పురాతన స్వయంభుగా వెలసిన వీరాంజనేయ స్వామి వారిని కుటుంబ సమేతంగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు. తిరువూరు శాసనసభ్యుడు కొలికపూడి శ్రీనివాసరావు తో కలిసి ఆలయానికి విచ్చేసిన వీరికి ఆలయ మర్యాదలతో అర్చకులు అధికారులు సిబ్బంది ఘన స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనానంతరం ప్రత్యేక పూజలను నిర్వహించారు. వీరికి పేద పండితులు ఆశీర్వచనం చేయగా అధికారులు శేష వస్త్రం, స్వామి వారి చిత్రపటం ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలు



ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆంజనేయ స్వామి వారిని కోరుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ ఏపీ రాష్ట్రాలు ప్రస్తుతం అభివృద్ధిలో పోటీ పడుతున్నాయని, దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే మంచి గుర్తింపు పొందుతున్నాయి అన్నారు.



# సహకార సంఘాలకు రూ 2 వేల కోట్లు



న్యూఢిల్లీ, జూలై, 31 (సూర్యసేన ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రధాన మంత్రి కిసాన్ సంపద యోజన(పిఎంకెఎస్‌వై) బడ్జెట్ కేటాయింపులను రూ 1920 కోట్ల మేర పెంచింది. దీనితో ఇప్పుడీ పథకానికి కేటాయింపుల మొత్తం రూ 6520 కోట్లు అవుతుంది. కేటాయింపుల పెంపుదల నిర్ణయానికి కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. గురువారం ప్రధాని మోడీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ సమావేశం జరిగింది. ఆర్థిక వ్యవహారాల కమిటీ నిర్ణయానికి అనుగుణంగా పిఎంకెఎస్ఎఫ్ నిధులను పెంచారు. ఈ విషయాన్ని సమాచార ప్రసారాల మంత్రి అశ్విని వైష్ణవ్ విలేకరులకు తెలిపారు. కేంద్ర కేబినెట్ ఈ రోజు సమావేశంలో రైల్వే ప్రాజెక్టుల పనులకు కూడా ఆమోదం తెలిపింది. 6 రాష్ట్రాలలోని 13 జిల్లాలలో నాలుగు బహుళ లైన్ల ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినట్లు కేంద్ర మంత్రి వైష్ణవ్ చెప్పారు. ఈ ప్రాజెక్టులపనుల విలువ దాదాపుగా రూ 11,169 కోట్ల వరకూ ఉంటుంది.మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహార్ , ఒడిషా, జార?ండ్‌ల్లో ఈ ప్రాజెక్టుల ఆమోదం పరిధిలో దాదాపుగా 574 కిలోమీటర్ల దూరం వరకూ నాలుగు లేన్ల ట్రాక్‌లు ఏర్పడుతాయి.

# 3 నెలల్లో తేల్చండి

1వ పేజీ తరువాయి

"ఆపరేషన్ సక్సెస్- పేషెంట్ డైడ్' అన్న సూత్రం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు" అని వ్యా ఖ్యానించింది. ఈ వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సు ప్రీంకోర్టు కొట్టివేసింది. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించాలనే అంశంపై పార్లమెంట్ నిర్ణయం తీసుకోవాలని సిజెఐ గవా య్ ఆదేశించారు. కాగా, ఎంఎల్‌ఎలు పార్టీ ఫిరాయింపుల కేసుపై సుప్రీంకోర్టులో సుదీర్ఘ వాదనలు జరిగాయి. స్పీకర్ తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలనే అంశంలో కోర్టులు జోక్యంచేసుకోవచ్చా..లేదా..? అనే అంశంపై వాదనలు నడిచాయి. ఈ వాదనల అనంతరం ఈ ఏడాది ఏప్రిల్ 3వ తేదీన జస్టిస్ బి.ఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు రిజర్వ్ చేశారు.

**సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వివరాలు..**

"పార్టీ మారిన 10 మంది ఎంఎల్‌ఎలపై అనర్హత చర్యలను వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోపు నిర్ణయించాలి. ఏ ఎంఎల్‌ఏ అయినా.. స్పీకర్ ప్రక్రియను పొడిగించాలని అడగకూడదు. అలా చేస్తే స్పీకర్ ప్రతికూల నిర్ణయా లు తీసుకోవచ్చు. రాజకీయ ఫిరాయింపులు జాతీయ చర్చనీయాంశంగా మారింది. దాన్ని అరికట్టకపోతే.. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే శక్తి దానికి ఉంది. వివిధ సందర్భాల్లో ఈ అంశంపై పార్లమెంటులో చేసిన వివిధ ప్రసంగాలను కూడా పరిశీలించాం. రాజేష్ పైలట్.. దేవేంద్ర నాథ్ మున్షి లాగా.. అనర్హత చర్యలపై స్పీకర్ నిర్ణయం తీసుకోవడం కోర్టుల ముందు జాప్యాన్ని నివారించడమే. పార్టీ మారిన వారిపై చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు కట్టబెట్టారు. ఆర్టికల్స్ 136, 226, 227లకు సంబంధించి న్యాయ సమీక్ష అధికారాలు చాలా పరిమితంగా ఉన్నాయి. తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశాల్లో జోక్యం చేసుకోవడంలో డివిజన్ బెంచ్ తప్పు చేసింది. స్పీకర్ ఒక న్యాయనిర్ణేత అధికారిగా వ్యవహరిస్తూనే హైకోర్టు, సుప్రీంకోర్టు అధికార పరిధికి లోబడి ఉండే ట్రిబ్యునల్‌గా వ్యవహరిస్తారు." అని సర్వోన్నత న్యాయస్థానం తీర్పులో స్పష్టం చేసింది. "స్పీకర్ అలా వ్యవహరిస్తూనే రాజ్యాంగపరమైన రక్షణని పొందలేరు. తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ 2014 నవంబర్ 22న తీర్పును పక్కన పెడుతున్నాము. ఒక ముఖ్యమైన నిర్ణయంలో శాసనసభ స్పీకర్‌లు ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగించే ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే విషయంలో ఆలస్యం చేస్తారు. కాబట్టి, ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఎంఎల్‌ఎల అనర్హతపై ప్రస్తుతం ఉన్న యంత్రాంగాన్ని పార్లమెంటు సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఇటువంటి చర్యలు సంవత్సరాల తరబడి సాగడం వల్ల అర్థరహితంగా మారుతుంది. ఈ అంశంపై సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసిన తర్వాత మాత్రమే స్పీకర్ నోటీసు జారీ చేయడం దురదృష్టకరం." అని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

**బిఆర్‌ఎస్, బిజెపి పార్టీల పిటిషన్లు**

బిఆర్‌ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన 10 మంది ఎంఎల్‌ఎలను అనర్హులుగా ప్రకటించాలంటూ తాము దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్దిష్ట గడువులోగా నిర్ణయం తీసుకొనేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, ఆ పార్టీ ఎంఎల్‌ఎలు పాడి కౌశిక్ రెడ్డి, కెపి వివేకానంద, జి.జగదీశ్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, చింతా ప్రభాకర్, కల్వకుంట్ల సంజయ్ పిటిషన్లు దాఖలు చేశారు. బిజెపి శాసనసభాపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు వేశారు. ఈ ఏడాది జనవరి 15న దాఖలు చేసిన పిటిషన్లు సుప్రీంకోర్టులో తొమ్మిదిసార్లు విచారణ జరిగాయి. జస్టిస్ బి.ర్ గవాయ్, జస్టిస్ ఆగస్టీన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం అన్ని క్షాల వాదనలు విన్న అనంతరం ఏప్రిల్ 3న తీర్పును రిజర్వు చేసింది. ఇందులో ప్రతివాదులుగా తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, బిఆర్‌ఎస్ పార్టీ ఎంఎల్‌ఎలు పి.శ్రీనివాసరెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టి.ప్రకాశ్‌గౌడ్, ఎం.కె. గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్‌లు ఉన్నారు. సుదీర్ఘ వాదనల అనంతరం గురువారం తీర్పు వెలువడింది.

# ప్రజ్ఞా సింగ్ ఠాకూర్ నిర్దోషి

1వ పేజీ తరువాయి

ఈ కేసు దర్యాప్తు, ప్రాసిక్యూషన్ వాదనలో చాలా లోటుపాట్లు ఉన్నాయని కోర్టు పేర్కొంది. 'ఈ కేసుకు ఉపా(చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక)చట్టం వర్తించదు. ఈ పేలుడుకు ఉపయోగించిన మో టార్ బైక్ ప్ర జ్ఞా ఠాకూర్ పేరుమీద రి జిస్టర్ అయిందని ప్రాసిక్యూషన్ చేసి న వాదనకు తగిన సాక్షాధారాలు లే వు. బైక్‌కు అమర్చిన బాంబు వల్లే పే లుడు జరిగిందని చెప్పేందుకు కూ డా ఆధారాలు లేవు. కేవలం ఊహాగానాలు, నైతిక ఆధారాలతో ఎవరినీ కోర్టులు శిక్షించవు. బెనిఫిట్ ఆఫ్ డౌట్ మినహా ఈ కేసులో ఎలాంటి బలమైన ఆధారాలు లేవు' తీర్పు ప్రకటించిన సందర్భంగా కోర్టు వ్యాఖ్యానించింది. ఈ కేసులో ఆరుగురు మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని న్యాయస్థానం ప్రభుత్వాన్ని ఆదేశించింది. అలాగే క్షతగాత్రులకు రూ.50 వేల ఆర్థిక సాయం అందించాలని కూడా పేర్కొంది. కాగా తీర్పుపై మాజీ ఎంపి ప్రజ్ఞా ఠాకూర్ హర్షం వ్యక్తం చేశారు. అయితే ఈ కేసు కారణంగాగత 17 ఏళ్ల పాటు తన జీవితం నాశనం అయిందని, తనను బాధపెట్టిన వారిని భగవంతుడే శిక్షిస్తారని అన్నారు. మరోవైపు తీర్పు పట్ల మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ హర్షం వ్యక్తం చేస్తూ,' ఉగ్రవాదం ఎప్పటికీ కాషాయం కాదని, భవిష్యత్తులో కూడా కాబోదని వ్యాఖ్యానించారు. మరోవైపు ఈ తీర్పును తాము హైకోర్టులో సవాలు చేయనున్నట్లు బాధిత కుటుంబాలు తెలిపాయి.

**కేసు పూర్వాపరాలు**

మహారాష్ట్రలోని మాలెగావ్ పట్టణంలో 2008 సెప్టెంబర్ 29న ఓ మసీదు వద్ద మోటారు సైకిల్‌కు అమర్చిన బాంబు పేలడంతో ఆరుగురు వ్యక్తులు చనిపోగా, మరో 100 మందికి పైగా గాయపడ్డారు. అప్పట్లో ఈ కేసు తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై ప్రజ్ఞా ఠాకూర్, పురోహిత్‌తో పాటు రమేశ్ ఉపాధ్యాయ్, అజయ్ రహీకార్, సుధాకర్ ద్వివేది, సుధాకర్ చతుర్వేది , సమీర్ కులకర్ణి ప్రధాన నిందితులుగా కేసు నమోదు అయింది. ఈ కేసులో తొలుత విచారణ ప్రారంభించిన ఏటిఎస్ ప్రస్తుతం 40వ నంబర్ సాక్షి సహా కొంతమంది సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేసింది. ఆ తర్వాత ఎన్‌ఐఏ కేసు దర్యాప్తును చేపట్టింది. ఈ కేసులో మొత్తం 223మంది సాక్షులను విచారించగా, అందులో 37 మంది అంతకు ముందు తాము ఇచ్చిన వాంగ్మూలానికి విరుద్ధంగా మాట్లాడడం గమనార్హం.

# ధర్మస్థళలో సామూహిక ఖననాలు

బెంగళూరు, జూలై, 31 (సూర్యసేన ప్రతినిధి): కర్ణాటకలోని పుణ్యక్షేత్రమైన ధర్మస్థళ లో జరుగుతున్న సామూహిక ఖనన దర్యాప్తులో కీలక పురోగతి సాధ్యమైంది. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఆధ్వర్యంలో జరుగుతున్న దర్యాప్తులో భాగంగా సైట్ నెంబర్ 6 వద్ద జరిపిన తవ్వకాలలో అస్థిపంజరం అవశేషాలను కొనుగొన్నారు. ఆ అస్థి పంజర అవశేషాలు చాలా వరకూ పురుషుడివి అయి ఉండవచ్చునని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. ఈ కేసులో ఆధారాలు లభించిన మొదటి ప్రదేశం ఇదే. జూలై 3న ధర్మస్థళ పోలీసు స్టేషన్ లో ఓ గుర్తు తెలియని వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుతో దేశం ఉలిక్కిపడింది. 1998 -2014 మధ్య ధర్మస్థళ పట్టణంలో మహిళలు, మైనర్ల మృతదేహాలను బలవంతంగా ఖననం చేశారని, వారిలో చాలా మంది లైంగిక వేధింపులకు గురైనట్లు ఆరోపణలు ఉన్నాయని మాజీ పారిశుధ్య కార్మికుడైన ఆ వ్యక్తి పోలీసులకు తెలుపడంతో ప్రభుత్వ యంత్రాంగం సిట్ ను ఏర్పాటు చేసి, దర్యాప్తు చేపట్టింది. బృందం ఆధ్వర్యంలో ఖననం చేశారని భావిస్తున్న ప్రదేశాలలో తవ్వకాలు చేపట్టారు. మొత్తం మీద ఆరో నెంబర్ సైట్ వద్ద తవ్వకాలలో అస్థిపంజరం అవశేషాలు బయటపడ్డాయి. సంఘటనా స్థలంలో ఉన్న ఫోరెన్సిక్ బృందం తదుపరి పరీక్ష కేసం అవశేషాలను భద్రపరచింది. మరిన్ని వివరాలను సేకరించేందుకు డాగ్ స్క్వాడ్ ను రప్పించారు. చాలా కాలం అయినందువల్ల పర్యావరణ పరిస్థితుల కారణంగా ఎముకలు చెల్లాచెదురయ్యే అవకాశం ఉండడంతో తవ్వకం కార్యకలాపాలలో మరికొంత జాప్యం జరగవచ్చు.ఆ ప్రదేశంలో రెండు మృతదేహాలను ఖననం చేశానని ఆ పారిశుధ్య కార్మికుడు పేర్కొన్నాడు. అస్థి పంజర అవశేషాలు బాగా కుళ్లిపోయిన స్థితిలో ఉన్నాయని, ఆధారాల సేకరణ ప్రయత్నాలు చేస్తున్నారని పోలీసు వర్గాలు తెలిపాయి. ఈ కేసులో గుర్తించిన ఐదు ప్రదేశాలలో మానవ అవశేషాలకు సంబంధించిన ఆధారాలు ఏవీ లభించలేదు. నేత్రావతి నది వెంబడి ఉన్న ప్రదేశాలలో మొదటి దానిని పారిశుధ్యకార్మికుడి సమక్షంలో తవ్వకాలు జరిగాయి.



నీటి ఉప్పెన ఎదురుకావడంతో అధికారులు, ఫోరెన్సిక్ నిపుణులు, రెవిన్యూ సిబ్బంది జేసీబీ యంత్రాంగాన్ని ఉపయోగించి లోతుగా తవ్వినా, ఆ ప్రదేశంలో ఎటువంటి అవశేషాలు లభించలేదు. ఈ కేసులో మొదట పోలీసు ఫిర్యాదు చేసిన పారిశుధ్య కార్మికుడు సామూహిక ఖననాలు, దహన సంస్కారాలు జరిగాయని చెప్పిన, 15 అనుమానిత ప్రదేశాలను గుర్తించిన తర్వాత ఈ తవ్వకాలు మొదలు పెట్టారు. వాటిలో 8 ప్రదేశాలు నేత్రావతి నది ఒడ్డున ఉన్నాయి. మరోమూడు ప్రదేశాలు నది సమీపంలోని హైవే పక్కన ఉన్నాయి. మరో ప్రదేశం నేత్రావతి, అజుకురిని కలిపే రహదారిపై ఉంది. రెండు హైవే సమీపంలో కన్యాడి ప్రాంతంలో ఉన్నాయి. ఆరో సైట్ లో బయటపడిన అస్థిపంజరం అవశేషాలతో ఆ వ్యక్తి చేసిన ఆరోపణల్లో నిజానిజాలు ఎంతో బయట పడవచ్చు.

# విద్యుత్ రంగంలో సంస్కరణలకు సీఎం ఆదేశాలు

1వ పేజీ తరువాయి

ఈ సందర్భంగా కొత్తగా ఏర్పడే డిస్కమ్ పరిధిలో వ్యవసాయ విద్యుత్, ఉచిత గృహ విద్యుత్ (200 యూనిట్ల వరకు), ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఇతర శాశ్వత ఉచిత విద్యుత్ పథకాలను తీసుకురావాలని సూచించారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా ఒకే యూనిట్‌గా ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఈ డిస్కమ్ ఏర్పాటుతో ప్రస్తుతం ఉన్న డిస్కమ్‌ల పనితీరు మెరుగవుతుందని, జాతీయ రేటింగ్స్‌లో ముందుకు వస్తామని సీఎం తెలిపారు. ఆర్థిక భద్రత పెంచేందుకు సంస్కరణలు అనివార్యమని పేర్కొన్నారు. విద్యుత్ సంస్థలపై ఉన్న భారీ రుణ భారాన్ని తగ్గించేందుకు తక్కువ వడ్డీ రుణాల ద్వారా రీస్ట్రక్చర్ చేయాలని సూచించారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాల కలెక్టర్లు వీటి కోసం తగిన భవనాలను గుర్తించాలని సూచించారు. ముఖ్యంగా సచివాలయం కోసం R&B శాఖతో సమన్వయం చేసుకుని సోలార్ షెడ్లతో వాహనాల పార్కింగ్ ఏర్పాట్లకు ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లో 'ఇందిర సోలార్ గిరి జల వికాసం' పథకాన్ని విస్తరించాలని, వచ్చే మూడు సంవత్సరాల్లో 2.10 లక్షల మంది ఎస్టీ రైతులకు ప్రయోజనం చేకూర్చేలా 6 లక్షల ఎకరాల్లో సౌర పంపుసెట్లు అందించాలని సీఎం ఆదేశించారు.

# భారత్‌ది డెడ్ ఎకానమీ

1వ పేజీ తరువాయి

అమెరికా, రష్యాలు ఎలాంటి వ్యాపారం చేయడం లేదని కూడా ఈ సందర్భంగా ట్రంప్ స్పష్టం చేశారు. రష్యా మాజీ అధ్యక్షుడు దిమిత్రీ మెద్వెదేవ్‌పై కూడా ట్రంప్ మండిపడ్డారు. తమతో అమెరికా గేమ్ ఆడుతోందని, అది యుద్ధానికి దారి తీయవచ్చని మెద్వెదేవ్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ ఆయన ఇప్పటికీ అధ్యక్షుడినేనని అనుకొంటున్నారని మండిపడ్డారు.కాగాపాకిస్థాన్‌తో వాణిజ్య ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. పాకిస్థాన్‌లో భారీ ఎత్తున చమురు నిక్షేపాలు ఉన్నాయని, వాటిని అభివృద్ధి చేయడానికి రెండుదేశాలు కలిసి పని చేస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ భారత్‌కు పాకిస్థాన్ చమురును విక్రయించవచ్చని వ్యాఖ్యానించవచ్చంటూ ఆసకితకరమైన వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అయితే పాకిస్థాన్‌లో ఉన్న భారీ చమురు నిక్షేపాలు ఏమిటో మాత్రం ట్రంప్ చెప్పకపోవడం గమనార్హం. ట్రేడ్‌డీల్ గురించి ట్రంప్ ట్రూత్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. అమెరికా, పాకిస్థాన్‌ల మధ్య ఒక వాణిజ్య ఒప్పందం కుదిరిందని వెల్లడించారు. 'ఈ ఒప్పందంలో భాగంగా ఇరు దేశాలు చమురు నిల్వలను పెంచుకోవడంలో కలిసి పనిచేస్తాయి.అందుకోసం ఓ మంచి చమురు కంపెనీని ఎంచుకునే ప్రక్రియలో ఉన్నాం. ఈ కారణంగా భవిష్యత్తులో పాక్ భారత్‌కు చమురును ఎగుమతి చేయవచ్చు' అని ఈ సందర్భంగా ట్రంప్ వ్యాఖ్యానించారు. తమ సముద్ర తీర ప్రాంతాల వెంబడి భారీ చమురు నిక్షేనాలున్నాయని పాక్ చాలా కాలంగా చెప్తూ వస్తోంది కానీ వాటిని వెలికి తీసే విషయంలో ఎలాంటి పురోగతి లేదు. కాగా ఇప్పుడు ఈ నిల్వలను సద్వినియోగం చేసుకోవడానికి విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు అది ప్రయత్నిస్తోంది. తమ దేశంతో చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్ ఒక ట్వీట్‌లో కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇరు దేశాల మధ్య సహకారాన్ని ఇది మరింత విస్తృతం చేస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. వాషింగ్టన్‌లో పాక్ ఆర్థిక మంత్రి ముహమ్మద్ ఔరంగజేబ్, అమెరికా వాణిజ్యమంత్రి హొవార్డ్ లుట్నిక్, అమెరికా వాణిజ్య ప్రతినిధి రాయబారి జేమీసన్ గ్రీర్ మధ్య చర్చల్లో ఈ ఒప్పందం కుదిరినట్లు రేడియో పాకిస్థాన్ తెలియజేసింది. ఇరు దేశాల మధ్య వాణిజ్యాన్ని మరింతగా పెంచుకోవడంతో పాటుగా పాక్‌లో అమెరికా పెట్టుడులను ఆకర్షించడం, ఇరు దేశాలకు ఆసక్తి ఉన్న రంగాల్లో సహకారాన్ని పెంచుకోవడంఈ ఒప్పందం లక్ష్యం. దీనివల్ల ముఖ్యంగా అమెరికాకు పాక్ ఎగుమతులపై విధించే సుంకాలు తగ్గడానికి కూడా వీలవుతుంది.

# జోగినాథ్ సేవలు చిరస్మరణీయం : మంత్రి దామోదర



జోగిపేట జూలై, 31 (సూర్యసేన ప్రతినిధి): మాజీ సర్పంచ్ డాకూరి జోగినాథ్ గ్రామ సర్పంచిగా చేసిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. జోగిపేట గ్రామ మాజీ సర్పంచ్ డాకూరి జోగినాథ్ వర్ధంతి వేడుకలను గురువారం జోగిపేట మున్సిపల్ పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జోగినాథ్ చిత్రపటానికి మంత్రి దామోదర పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి పాటుపడిన నాయకుడు జోగినాథ్ అని కొనియాడారు. ఆయన చేసిన సేవలు మరవలేనివన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఎస్.జగన్ మోహన్, రాజా నర్సింహ ఫౌండేషన్ చైర్మన్ త్రిష దామోదర, మున్సిపాల్ మాజీ చైర్మన్ గూడెం మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్ జోగినాథ్ కుటుంబ సభ్యులు మాజీ ఎంపీటీసీ డాకూరి వెంకటేశం, మాజీ కౌన్సిలర్ డాకూరి శివశంకర్, మాజీ కౌన్సిలర్లు ఎస్. సురేందర్ గౌడ్, పిట్ల లక్ష్మణ్, హరికృష్ణ గౌడ్, నాగరాజు నాని, పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల ప్రవీణ్ కుమార్, నాయకులు మధు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# అధికారం పోయిన జగన్ అదే ధోరణిలో ఉన్నారు: అనిత




అమరావతి జూలై, 31 (సూర్యసేన ప్రతినిధి): వైసిపి మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నాం అని ఎపి హెూం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. తమ తల్లి, చెల్లి గురించి భయపెట్టే వ్యాఖ్యలు చేసినా వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి స్పందించలేదని అన్నారు. ఈ సందర్భంగా అనిత మీడియాతో మాట్లాడుతూ..ప్రసన్న కుమార్ వ్యాఖ్యలను కోర్టులు సైతం తప్పుపట్టాయని చెప్పారు. ప్రసన్న కుమార్ రెడ్డి వ్యాఖ్యలను జగన్ సమర్థిస్తున్నారా? అని పరామర్శకు వెళ్లారా? బల ప్రదర్శనకు వెళ్లారా? అని ప్రశ్నించారు. ఎక్కడికి వెళ్లినా బల ప్రదర్శనే చేస్తున్నారని, వైసిపి హయాంలో మహిళపై భయాన్ని కలిగించే మాటలు చెప్తే జగన్ స్పందించలేదని విమర్శించారు. అధికారం పోయిన జగన్ అదే ధోరణిలో ఉన్నారని పరామర్శల పేరుతో నీచ రాజకీయాలు చేస్తున్నారని అనిత దుయ్యబట్టారు.

# సూపర్ సిక్స్, సెవెన్ అంటూ ప్రజలను వెన్నుపోటు పొడిచారు: జగన్

అమరావతి జూలై, 31 (సూర్యసేన ప్రతినిధి): ఎపిలో ఎమర్జెన్సీ పరిస్థితులున్నాయని వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని, ఇటీవల మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ ఇంటిని టిడిపి గూండాలు ధ్వంసం చేశారని అన్నారు. వైసిపి మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి నివాసానికి వెళ్లారు. ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిని పరిశీలించారు. ప్రసన్న కుమార్, కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించారు. నెల్లూరులో జగన్ మీడియాతో మాట్లాడుతూ..తన పర్యటనలకు ఆంక్షలు ఎందుకు పెడుతున్నారు? అని ప్రశ్నించారు. జనం రాకుండా ఏకంగా రోడ్లనే తవ్వేశారని మండిపడ్డారు. ప్రతిపక్ష నాయకుడిని చూసి ఎపి సిఎం చంద్రబాబు నాయుడు భయపడుతున్నారని, తన పాలన చూసి చంద్రబాబే భయపడుతున్నారని విమర్శించారు. అభిమానులను ఆపడానికి 2 వేల మందికి పైగా పోలీసులు మోహరించారని చెప్పారు. సూపర్ సిక్స్, సెవెన్ అంటూ ప్రజలను వెన్నుపోటు పొడిచారని వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా దీవెన, వసతి దీవెన అందక ఇబ్బంది పడుతున్నారని, నాడు- నేడు ఇంగ్లీష్ మీడియం ఆగిపోయిందని అన్నారు.

2nd ANNIVERSARY

## కృష్ణపట్టే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**.... సీఐ చరమందరాజు**

హుజూర్నగర్ ప్రతినిధి, జూలై 31 (సూర్య సేన) : కృష్ణ నది వరద ప్రవాహానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హుజూర్ నగర్ సీఐ చరమందరాజు అన్నారు. గురువారం పట్టణంలోని సీఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.



నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్థాయిలో గేట్లు ఎత్తడంతో నీటి ప్రవాహం అత్యధికంగా దిగువ ప్రాంతానికి వరద నీరు వస్తున్నందున హుజూర్ నగర్ నియోజకవర్గంలో పాలకీడు , మఠంపల్లి , చింతలపాలెం మండలాలో ఉన్న కృష్ణనది ఆనుకొని ఉన్న కృష్ణపట్టేహా గ్రామాల ప్రజలు వెంటనే అప్రమత్తమై సురక్షిత ప్రాంతాలలో ఉండాలన్నారు.పశువుల మేత కోసం, వ్యవసాయ మోటార్లు కోసం,చేపల వేటకు నీటిమీద ఎలాంటి రవాణా చేయుడానికి వెళ్లరాదని హెచ్చరించారు.అధికారుల సూచనల మేరకు ఎప్పటికప్పుడు స్పందించాలి. కృష్ణానది ప్రవహించే కృష్ణ పట్టే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన వెంటనే పోలీసు అత్యవసర సేవా విభాగం 100కు డయల్ చేసి పోలీసుల సేవలు వినియోగించుకోవాలి అని తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న ఏపీఎంకు ఘనంగా సన్మానం



అనంతగిరి ప్రతినిధి, జూలై 31 (సూర్య సేన) : మండల కేంద్రంలో ఏపీఎంగా 7 సంవత్సరాలుగా విధులు నిర్వహించి బదిలీపై తిరుమలగిరి మండలం వెళ్తున్న క్రమంలో ఏపీఎం లక్ష్మికి మండల సమైక్య సిబ్బంది కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా విధి నిర్వహణలో తన అనుభూతిని అధికారులు,ఉద్యోగులతో పంచుకున్నారు.లక్ష్మి విధులు పట్ల నిబద్ధత చేసిన సేవలు అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్బిఐ మేనేజర్,మండల సమైక్య ఒబిలు నాగలక్ష్మి,కవిత,సిసిలు యేసు,లక్ష్మి,వివోలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ఉద్యోగ విరమణ



**- సుదీర్ఘకాలం పోలీసు శాఖలో ఎస్సై అంతిరెడ్డి సేవలు అందించడం అభినందనీయం.**

**-జిల్లా ఎస్పీ కే. నరసింహ ఐపిఎస్.**

సూర్యాపేట క్రైమ్, జూలై 31 (సూర్య సేన) : సూర్యాపేట జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ ఎస్సైగా పని చేస్తున్న అంతి రెడ్డి గురువారం ఉద్యోగ విరమణ పొందినారు. ఈ సందర్భంగా ఉద్యోగవిరణ పొందిన ఎస్సై ని, వారి కుటుంబ సభ్యులు, స్నేహితుల సమక్షంలో జిల్లా పోలీస్ కార్యలయంలో ఎస్పి కె.నరసింహ ఐపిఎస్ ఘనంగా సన్మానించారు, ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీసు డిపార్ట్మెంట్ నందు సుదీర్ఘకాలం సేవలు అందించడం గొప్పవిషయం అని, అభినందనీయం అని వారి సేవలను ఎస్పి అభినందించారు, క్లిష్టమైన పోలీసు ఉద్యోగ విధుల నిర్వహణలో గృహిణిగా భర్తకు సహాయ సహకారాలు అందించడంలో భార్య సేవలు విలువైనవి అన్నారు. ఇంటిని, పిల్లలను ప్రయోజకులను చేయడంలో బార్య పాత్ర కీలమైనది అన్నారు. కానిస్టేబుల్ గా ఉద్యోగంలో చేరి ఎస్సై స్థాయి పొందారు, జీవిత ప్రయాణంలో సంపూర్ణ సంతోషకరమైన ఉన్నత కుటుంబాన్ని ఏర్పాటు చేసుకున్నారని కొనియాడారు. పిల్లలు ప్రతి ఒక్కరూ తల్లిదండ్రుల కలను సాకారం చేయాలి, వారికి మంచి పేరు తేవాలని కోరారు.

ఈ ఉద్యోవిరమణ అనంతరము కుటుంబ సభ్యుల అందరితో సుఖ సంతోషలతో గడపాలని, ప్రజా సేవలో పాల్గొనాలని కోరుకుంటున్నామని తెలిపినారు. రిటైర్మెంట్ అనేది వయస్సు కే కానీ మనసుకు కాదు నచ్చిన పనిలో కృషి చేయాలని అన్నారు. అధికారులు, తోటి ఉద్యోగులు, స్నేహితులు బంధువులు మాట్లాడుతూ విధులలో అంకితభావంతో, బాధ్యతతో పని చేసేవారనీ, కష్టపడే తత్వం కలవారని, అధికారులకు, క్రిందిస్తాయి సిబ్బందితో కలుపుకుని పోయేవారని తెలిపినారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, ఏఆర్ అదనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, ఏవో మంజు భార్గవి, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు, పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్సై రామచందర్, సభ్యులు ఏఎస్ఐ వెంకన్న కుటుంభం సభ్యులు పాల్గొన్నారు.

## నీట్ పిజి పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**- అదనపు కలెక్టర్ రాంబాబు**

సూర్యాపేట కలెక్టరేట్, జూలై 31 (సూర్య సేన) : నీట్ పిజి పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ రాంబాబు తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో అదనపు కలెక్టర్ చాంబర్ లో నీట్ పీజీ పరీక్ష నిర్వహణ, ఏర్పాట్లుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఆగస్టు 3వ తేదీన ఉదయం 9 గంటలు నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగనున్న పరీక్షకు రెండు కేంద్రాలు శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల అమరావతి నగర్, కోదాడలో సన ఇంజినీరింగ్ కళాశాలలో నీట్ పిజి పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల అమరావతి నగర్ లో 180, కోదాడలో సన ఇంజినీరింగ్ కళాశాలలో 50 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. అభ్యర్థులను నిశిత తనిఖీ తదుపరి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని సూచించారు. ఉదయం 7 గంటల నుండి 8.30 వరకు అనుమతి ఇస్తారని ఆ తదుపరి అనుమతి ఉండదన్నారు. విద్యుత్ అతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు.

పరీక్షా కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవలతో పాటు ఓ ఆర్ ఎస్ పాకెట్స్ అందుబాటులో ఉంచాలని అన్నారు. అత్యవసర సేవలకు గాను అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని సూచించారు. అభ్యర్థులకు మంచినీరు అందించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో వ్యర్థాలు లేకుండా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి సూచించారు. నీట్ పి.జి. ప్రవేశ పరీక్ష నిర్వహణలో భాగంగా అభ్యర్థులు, సిబ్బంది పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్, టాబ్స్ , బ్లూటూత్, స్మార్ట్ వాచ్, ఇయర్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్



అనుమతి లేదని, షూస్, బెల్ట్, ఆభరణాలు ధరించవద్దని తెలిపారు. ఫుల్ హ్యాండ్ షర్ట్స్ ధరించి రావొద్దని సూచించారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పకడ్బందీగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సీసీటీవీ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పరీక్షను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని అన్నారు. 8.30 గంటలకు పరీక్ష కేంద్రం గేట్ మూసివేస్తామని, గేటు మూసిన తర్వాత ఎవ్వరిని లోపలికి అనుమతించరని, అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. పరిక్షా కేంద్రాల సమీపంలో 163 సెక్షన్ అమల్లో ఉంటుందని, సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు మూసేయ్యాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఎస్పీ రవీందర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ ఈ విద్యా భాస్కర్, జిల్లా వైద్యాధికారి పి చంద్రశేఖర్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఎన్ జయలత, పరీక్ష కేంద్రాల ప్రిన్సిపాల్ లు ఆర్టీసీ డిఎం లక్ష్మీనారాయణ, సూర్యాపేట తహసిల్దార్ సిహెచ్ కృష్ణయ్య, మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



నేరేడుచర్ల ప్రతినిధి, జూలై 31 (సూర్య సేన) : ఆగస్టు 19 నుంచి 22 వరకు మేడ్చల్ లో జరగనున్న సిపిఐ నాల్గవ రాష్ట్ర మహాసభలను జయప్రద చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు.

గురువారం ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ... సంపూర్ణ స్వాతంత్రం కోసం మొట్టమొదట పిలుపునిచ్చిన మొట్టమొదటి పార్టీ సిపిఐ అని దున్నే వాడికి భూమి కావాలని తెలంగాణ సాయుధ పోరాటం నిర్వహించి పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘన చరిత్ర సిపిఐది పార్టీ అని, కార్మికుల శ్రమను దోచుకుంటున్న కార్పొరేట్ వర్గాలకు వ్యతిరేకంగా సమ్మెలు చేయించి ఎనిమిది గంటల పని విధానాన్ని అమలులోకి తెచ్చింది కమ్యూనిస్టు పార్టీ అని, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆవశ్యకతను గుర్తించి సాధించిన పార్టీ నాలుగవ రాష్ట్ర మహాసభకు ఇంటికో మనిషి శాఖకోబండి కదిలి రావాలని ఆయన కోరారు. సిపిఐ జాతీయ కార్యదర్శి డి రాజా ముఖ్యఅతిథిగా పాల్గొనే ఈ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సిపిఐ నాయకులు చాడా వెంకటరెడ్డి పల్లా వెంకటరెడ్డి సత్యం గన్నా చంద్రశేఖర్ పాల్గొంటారని ఆయన తెలిపారు ఆయన వెంట పట్టణ సిపిఐ కార్యదర్శి యల్ల బోయిన సింహాద్రి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికే భరత్ ఉన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలో మంచి మార్కులతో ప్రతిభ చూపిన ఉషాశ్రీ ని అభినందించి, నగదు బహుమతి అందజేత

**- జిల్లా ఎస్పీ కే. నరసింహ ఐపీఎస్**

సూర్యాపేట రూరల్, జూలై 31 (సూర్య సేన) : సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ నందు హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న నాగయ్య కూతురు ఉషశ్రీ ఇంటర్మీడియట్ నందు మంచి మార్కులు సాధించి ఉత్తీర్ణత పొందారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఉషశ్రీ ని అభినందించి సిబ్బంది సంక్షేమంలో భాగంగా నగదు బహుమతి అందించారు. భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు, కష్టపడి చదువుకోవాలని క్రమశిక్షణగా ఉండాలని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమం నందు అడ్మిన్ అతను



ఎస్పీ రవీందర్ రెడ్డి, అదనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు, ఆర్ఎస్ఐలు ఎం. అశోక్, కే. అశోక్, సాయిరాం, పోలీస్ సంఘ అధ్యక్షులు రాంచందర్, పోలీస్ సంఘం సభ్యులు వెంకన్న ఉన్నారు.

## నేడు డాక్టర్ శ్రవణ్ కుమార్ కు పదవీ విరమణ సన్మానం

రంగారెడ్డి, జూలై 31 (సూర్య సేన) : రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరీక్షల నిర్వహణ విభాగంలో ఎన్నో సంవత్సరాలుగా పనిచేసి అనేక మార్పులకు శ్రీకారం చుట్టిన డాక్టర్ గుండమ్మరాజు శ్రవణ్ కుమార్ గురువారం పదవీ విరమణ చేశారు. సుదీర్ఘకాలం పాటు అంటే 20 సంవత్సరాలు పాటు వ్యవసాయ , వెటర్నరీ ,ఉద్యాన డిగ్రీ కోర్సులకు, కంబెండ్ కౌన్సిలింగ్ నిర్వహించిన వారిలో ఆయన పాత్ర ఆమోగం .6 సంవత్సరాల పాటు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినర్ గాపనిచేసిన శ్రవణ్ కుమార్ అనేకసంస్కరులకు ఆధ్యులయ్యార ఆయన హయాంలో డిజిటల్ ఎగ్జామినేషన్ సిస్టం తీసుకొని వచ్చారు నల్గొండ జిల్లా నోముల ప్రాంతానికి చెందినగుండమరాజు శ్రవణ్ కుమార్ ప్రాథమిక విద్యాభ్యాసం ఇంటర్మీడియట్ సూర్యాపేటలో చేసిన ఆయన ఇంగ్లీషులో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పూర్తి చేశారు. 1999 వ్యవసాయ విద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా చేరిన శ్రవణ్ కుమార్ 20 సంవత్సరాల పాటు యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ విభాగంలో పనిచేశారు.



అక్క, బావల శుభాకాంక్షలు గుండంరాజుశ్రవణ్ కుమార్ అక్క అక్కినేవల్లి అనంతలక్ష్మిబావ అక్కనేవల్లి పట్టాభిరామారావు (విశ్రాంతఉపాధ్యాయులు )సుదీర్ఘకాలం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ లోసేవలు అందజేసినశ్రవణ్ కుమార్ గురువారం పదవి విరమణ చేసిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన విశ్రాంతి జీవితం అద్భుతంగాకొనసాగాలని,మనమలు, మనవరాలతో బావి జీవితం కొనసాగించాలని,అక్క బావ ఆకాంక్షించారు.

## నేడే మహా గర్జన...

హుజూర్నగర్ ప్రతినిధి, జూలై 31 (సూర్య సేన) : మందకృష్ణ మాదిగ హుజూర్నగర్ కు రావడం విజయవంతం చేయండి అని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్



పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో చెప్పిన విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వృద్ధుల వితంతువుల గీతా కార్మికుల బీడీ కార్మికుల చేనేత కార్మికుల పెన్షన్లను 4000 వేలకు పెంచాలని వికలాంగుల పింఛన్లను 6000 వేలకు పెంచాలని ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిరిగానే తీవ్రవీకల్యం కలిపిన వికలాంగులకు 15వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని రాష్ట్రంలో వికలాంగుల అట్రా చిట్టి చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలనే డిమాండ్ తో పాటు దాదాపు 25 డిమాండ్లతో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కేంద్రంగా ఆగస్టు 13 న నిర్వహించే వికలాంగుల మరియు చేయూత పెన్షన్ దారుల మహా గర్జన సదస్సులు విజయవంతం చేయుటకై నేడు హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలో ఉన్న లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో వికలాంగుల విద్యార్థి సంఘం నాయకులు వాకుడోత్ లాల్ సింగ్ కుమ్మరి లక్ష్మణ్ ఉస్మానియా యూనివర్సిటీ దివ్యాంగ విద్యార్థి జేఏసీ నాయకుడు మారవేణి చంద్రశేఖర్ లక్ష్మారెడ్డి రమేష్ విద్యార్థి సంఘం మహిళా నాయకురాలు కట్ట అబేదా తదితరులు పాల్గొన్నారు.

## సరూర్ నగర్ లో మాన్సూన్ స్పెషల్ డ్రైవ్



రంగారెడ్డి, జూలై 31 (సూర్య సేన) : విపరీతంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలన్న లక్ష్యంతో సరూర్నగర్ డివిజన్ లోమాన్సూన్ స్పెషల్ డ్రైవ్ చేపట్టింది. శుభ్రత, ఘన వ్యర్థాల నిర్వహణ, హరిత వాతావరణం, దోమల నివారణ వంటివి చేపట్టనున్నారు.

ఈ కార్యక్రమంలో సరూర్నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి, , జిహెచ్ఎంసి శానిటేషన్ జాయింట్ కమిషనర్ మోహన్ రెడ్డి, జాయింట్ కమిషనర్ కృష్ణకుమారి, ఉప కమిషనర్ సుజాత, శానిటేషన్ డి ఈ చందన, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ఉప కమిషనర్ గోపాల్ రావు, ఈ ఈ శ్రీనివాస్, డిఈ. విజయ్, హార్టికల్చర్ ఎస్సై సత్యనారాయణ, ఎంటమాలజీ ఏఈ రాంబాబు, యు సి డి పి ఓ విక్రాంత్ పాల్గొన్నారు.

## మీర్ పేట నూతన సిఐగా శంకర్ నాయక్

రంగారెడ్డి, జూలై 31(సూర్య సేన) : మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కె. శంకర్ కుమార్ నాయక్ నియమితులయ్యారు.



మొన్నటిదాకా మహేశ్వరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా పనిచేసిన ఆయనకు మీర్ పేట పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పోస్టింగ్ ఇచ్చారు. గతంలో శంకర్ నాయక్ మీర్ పేట ఎస్సైగా పనిచేశారు. ఇక్కడ ఇప్పటిదాకా విధులు నిర్వర్తించిన కీసర నాగరాజును, సరూర్నగర్ మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్గా బదిలీ చేశారు.


## పదవీ విరమణ సన్మానం

హుజూర్నగర్ జూలై 31(సూర్య సేన) : హుజూర్నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు శ్రీ జానపాటి కృష్ణయ్య పదవీ విరమణ సన్మాన కార్యక్రమం కళాశాల ఆవరణలో ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీ గుంటుపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా



ఇంటర్మీడియట్ విద్యాధికారి భాను నాయక్ విచ్చేసినారు. మరియు విశిష్ట అతిథులుగా నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయనాయక్ , తిరుమలగిరి కళాశాల ప్రిన్సిపల్ మృత్యుంజయ పాల్గొన్నారు. కుమార్తె లు మరియు కుమారుడు శివహిమసాత్విక్ పాల్గొని తల్లిదండ్రులకు సన్మానము చేసి ఒక షష్టిపూర్తి వలె పూలదండలు మార్పించి శాలువాతో సత్కరించి భావోద్వేగానికి లోనైనారు. సన్మాన పత్రం అందజేశారు. అదేవిధంగా కళాశాల తరఫున శాలువా సన్మాన పత్రంతో ఇన్చార్జి ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందం సత్కరించారు. పదవి విరమణ అనంతరం కృష్ణయ్య ని ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. మన కళాశాలలో పనిచేసిన పూర్వ సివిక్స్ అధ్యాపకుడు మారం హేమచందర్, ముస్తఫా ని ఘనంగా సత్కరించారు. సీనియర్ అధ్యాపకులు బ్రహ్మాచారి, శ్రీనివాస్ రెడ్డి ,నాగుల మీరా, రమేష్, నరసింహారావు విద్యాశాఖలో కృష్ణయ్య సేవలను కొనియాడారు.నరసింహారావు, ఉపేంద్ర శోభారాణి, అరుణ్ జ్యోతి ,మహేష్ తేజ తిరుమలరావు, శ్రీకాంత్ ,రామ్మూర్తి, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐఐటీ పేద విద్యార్థులకు కత్రం విద్య చేయూత ద్వారా ఆర్థిక సహాయం



అనంతగిరి ప్రతినిధి, జూలై 31 (సూర్య సేన) : కత్రం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని మొగలాయికోట గ్రామంలో కత్రం విద్యా చేయూత అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.దీనిలో భాగంగా కత్రం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కత్రం శ్రీకాంత్ రెడ్డి తన ట్రస్టు ద్వారా అదే గ్రామానికి చెందిన నెమ్మాది శ్రావ్య గురుకుల లో చదువుకుంటూ ఐఐటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి కేరళ రాష్ట్రంలో సీటు పొందారు కాగా విద్యార్థిని తల్లిదండ్రులు ఆర్థిక స్తోమతతో చదువు భారంగా మారడంతో విషయాన్ని తెలుసుకున్న కత్రం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు విద్యార్థినికి ఐఐటి పూర్తయ్యే వరకు బాధ్యతను తము తీసుకొని విద్యార్థిని తల్లిదండ్రులకు మొదటి సెమిస్టర్ కు రూ.45వేలు చెక్కును అందజేశారు.అదేవిధంగా మోతే గ్రామానికి చెందిన భాను సంజీవ్ ఎన్ఐటిలో బీటెక్ ఈసీఈ 4వ సంవత్సరం చదువుతుండగా ఫీజు కట్టేందుకు ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న కత్రం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కత్రం విద్య చేయుత ద్వారా రెండు సెమిస్టర్స్ కి సంబంధించి రూ.90వేలు చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో కత్తరం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, కిష్టాపురం,మొగలాయి కోట గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# భారత చెస్‌కు కొత్త దారి చూపిన దివ్య



ప్రతి తరానికీ ఒక చరిత్ర ఉంటుంది. కొన్ని చరిత్రలు కాలగతిలో మిగిలిపోతాయి, మరికొన్ని తరతరాలకూ మార్గదర్శకంగా నిలుస్తాయి. 2025 జులై నెలలో 19 ఏళ్ల దివ్య దేశ్‌ముఖ్ సాధించిన విజయం భారత చెస్ చరిత్రను తిరగరాసింది. ఫిడే మహిళల ప్రపంచ కప్‌ను గెలిచి, ఆమె కేవలం క్రీడాకారిణిగా కాకుండా, భారత మహిళా చెస్‌కు ఓ కొత్త శకాన్ని లిఖించిన నేతగా నిలిచారు. ఈ విజయం కేవలం ఒక స్పోర్ట్ టైటిల్ కాదు. ఇది ఒక దేశం పట్ల, ఒక కల పట్ల, తనపై ఉన్న విశ్వాసం పట్ల ఇచ్చిన సమాధానం. దివ్య దేశ్‌ముఖ్ కథ ఒక వ్యక్తిగత గాథ కాదు. ఇది లక్షలాది యువతిలో వెలిగే ఆశకు రూపం. చెస్ గేమ్ మౌనంగా సాగుతుంది. ఆ బోర్డు మీద శబ్దం ఉండదు. కానీ ఆ మౌనంలో మారుతున్న గేమ్ ప్లాన్‌లు, మెదడు చురుకుదనం అంతటా కొట్టిపడతాయి. దివ్య దేశ్‌ముఖ్ గెలుపు కూడా అలాంటిదే. బయటకు మామూలుగా అనిపించొచ్చు. కానీ ఆమె చేసినది ఒక బలమైన, అద్భుతమైన ప్రయత్నం. తన ప్రత్యర్థి, భారత చెస్ చరిత్రలో అత్యున్నత స్థాయిలో ఉన్న గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి. అంతటి అనుభవాన్ని, స్థిరతను ఎదుర్కొని, పలు రౌండ్ల తర్వాత ఫైనల్లో టై-బ్రేక్ గేమ్‌లో గెలిచి, దివ్య ప్రపంచ కప్‌ను సొంతం చేసుకుంది. ఇది మామూలు విజయం కాదు. ఇది ఒక తిరుగుబాటు. వయస్సుతో సంబంధం లేకుండా పట్టుదల ఎంత బలంగా ఉంటుందో నిరూపించిన ఘట్టం. పిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయిలో పేరు పొందడం ఎవరికైనా సాధ్యపడదు. దివ్య దేశ్‌ముఖ్ కథలో గణాంకాలు ఎంతో చెప్పగలవు. 7 ఏళ్ల వయసులో ఫిడే రేటింగ్ ప్రారంభం, 13 ఏట వుమెన్ ఇంటర్నేషనల్ మాస్టర్, 15 ఏట వుమెన్ గ్రాండ్ మాస్టర్, 2025లో ప్రపంచ కప్ విజయం, గ్రాండ్ మాస్టర్ టైటిల్ సాధన. కానీ ఈ గణాంకాల వెనుక ఉన్న కన్నీళ్లు, కడుపు మంట, కలపై ఉన్న నమ్మకం చెప్పడానికి సంఖ్యలు చాలవు. ఆమె కథ మధ్యతరగతి కుటుంబాల్లో పుట్టే ప్రతీ సాధారణ పిల్లవాడి కథ. పాఠశాల ముగిసిన వెంటనే చెస్ బోర్డు ముందు గంటల తరబడి కూర్చునే జీవితం. ఓటమి అన్నప్పుడు కన్నీళ్లు తడిపే గడ్డ. విజయం దగ్గర లోపాలు కనిపించి మరింతగా శ్రమించాల్సిన స్థితి. తల్లిదండ్రుల త్యాగం %-% ఆర్థికంగా, మానసికంగా ఇవన్నీ కలిసే గమ్యం సాధ్యమైంది. చెస్ బోర్డు మీద ఆమె వేసిన ఒక్కో ఎత్తుగడ ఆమె అంతర్గత విశ్లేషణకు, వ్యూహం బలానికి నిదర్శనాలు. ఫైనల్లో ప్రత్యర్థి ఒక దిగ్గజం అయినా, దివ్య భయపడలేదు. ఆమె ఆటలో దూకుడు ఉన్నా, ఆత్మవిశ్వాసం స్పష్టంగా కనిపించింది. సూటిగా, ఒత్తిడిని అవకాశంగా మలచుకునే తత్వాన్ని చూసినప్పుడు ఆమె గురువు శ్రీనాథ్ ఎందుకు 'ధోనీ తరహా క్లచ్ ప్లేయర్' అన్నారో అర్థమవుతుంది. ఈ ఒక్క గెలుపు చెస్ బోర్డు వరకు పరిమితం కాదు. ఇది భారత మహిళా క్రీడాకారిణుల అభివృద్ధికి ఉదాహరణగా, తరతరాల ఆశలలో సరికొత్త పుటగా, సామాజిక అడ్డంకులను చెరిపేసే నిదర్శనంగా మారుతుంది. భారతదేశంలో చెస్‌కు ప్రాచీన చరిత్ర ఉంది. కానీ మహిళల రంగం లో ఒక పరిమిత స్థాయివరకు మాత్రమే విజయాలు నమోదయ్యాయి. కోనేరు హంపి, హారిక ద్రోణవల్లి వంటి పేర్లు ఒక తరం ఆకర్షణగా నిలిచినా, ఇప్పుడు దివ్య దేశ్‌ముఖ్ వంటి యువతరపు ప్రతిభ కొత్త శక్తిగా మారుతోంది. ఇది సామర్థ్యాన్ని గుర్తించే సమాజానికి సంకేతం. ఈ గెలుపు ద్వారా మాత్రమే కాకుండా, దివ్య చూపించిన క్రమశిక్షణ, ఒత్తిడిని ఎదుర్కొనే తత్వం, టెక్నికల్ లోతు – ఇవన్నీ ఇప్పుడు భారత మహిళల చెస్‌కు ఒక కొత్త ఆత్మవిశ్వాసాన్ని ఇస్తున్నాయి. ఇది వ్యక్తిగత గెలుపును సామూహిక విజయంగా మార్చే అవకాశం. ఇలాంటి అద్భుత గెలుపును ప్రభుత్వాలు, కార్పొరేట్ రంగాలు మరింత శ్రద్ధగా పరిశీలించాల్సిన సందర్భాలు. ఒక యువతి అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను గర్వించేలా చేయగలగడం అంటే, అది వ్యక్తిగత ప్రతిభ మాత్రమే కాదు. మరింత మంది దివ్యల కోసం ప్రణాళికలు, పెట్టుబడులు, శిక్షణ కేంద్రాలు, స్పాన్సర్ షిప్‌లు ఇప్పుడే మొదలుకావాలి. దివ్య దేశ్‌ముఖ్ విజయం ఆటలోనే కాదు, క్రీడా మౌలిక వసతులలో పెట్టుబడి పెంచాల్సిన అవసరాన్ని గుర్తు చేసే ఘట్టం. దివ్య దేశ్‌ముఖ్ గెలుపు మనం గర్వపడాల్సిన విషయం మాత్రమే కాదు. మనం ఆలోచించాల్సిన విజయం. ఏ సాధనా వృథా కాదు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా పట్టుదల ఉంటే అసాధ్యం అనే మాటే ఉండదని ఆమె నిరూపించారు. ఆమె విజయగాథ తెల్లబోర్డుపై నల్లపావులతో నడిచిన తత్వజ్ఞాన పాఠం. అటువంటి ప్రేరణలు ఒక్కొక్కసారి దేశం దిశను మారుస్తాయి. మన కళ్ల ముందే మారుతున్న భారత చెస్ చరిత్రలో, దివ్య దేశ్‌ముఖ్ పేరు ప్రేరణ పుస్తకాల్లో తప్పకుండా ఉంటుంది.

# రైటాఫ్ భారాన్ని భరించేదెవరు?



దేశంలో 2014 తర్వాత ప్రభుత్వ రంగ బ్యాంకులలో పారు బాకీలు పేరుకుపోతున్నాయి. బ్యాంకులలో మొండి బకాయిలను రాబట్టడంలో కేంద్ర ప్రభుత్వం, రిజర్వు బ్యాంకు మీనమేషాలు లెక్కిస్తున్నవి. ప్రభుత్వాధినేతల అండదండలతో కార్పొరేట్ వర్గాలు, సంపన్నులు బ్యాంకుల నుంచి తీసుకున్న వేలకోట్ల రూపాయలు తిరిగి చెల్లించకపోవడంతో మొండి బకాయిలుగా మారుతున్నాయి. అటువంటి వారిపై కఠినచర్యలు తీసుకోవడానికి బ్యాంకు అధికారులు వెనుకాడుతున్నారు. గత పది సంవత్సరాల బిజెపి ప్రభుత్వ పరిపాలన కాలం లో రూ. 12 లక్షల కోట్లకు పైగా మొండి బకాయిలను రద్దు (రైటాఫ్) చేసినట్లు ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలో ప్రభుత్వం ప్రకటించింది. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి రాజ్యసభలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు రుణాల రైటాప్‌కు సంబంధించి లిఖితపూర్వక సమాధానం ఇచ్చాడు.

గత పది సంవత్సరాల కాలంలో 2015 -16 నుండి 2024- 25 వరకు ప్రభుత్వ రంగ బ్యాంకులు 12,08,828 కోట్ల రూపాయల పారు బాకీలను రైటాఫ్ చేశాయని తెలిపారు. యుపిఎ 1 (2004-2009), యుపిఎ -2 (2009- 2014) పరిపాలనా కాలంలో ప్రభుత్వరంగ బ్యాంకులు రూ. 1.58,994 కోట్ల మొండి బకాయిలను రైటాఫ్ చేసినట్లు వివిధ గణాంకాలు చెబుతున్నాయి. బిజెపి పరిపాలనా కాలంలో 2014 2024 వరకు ఏకంగా రూ. 12.08 లక్షల కోట్ల పారుబాకీలను రద్దు చేసినట్లు స్వయంగా ఆర్థిక శాఖ సహాయ మంత్రి పార్లమెంటులో వెల్లడించడం జరిగింది. యుపిఎ పరిపాలనా కాలంలో మొండిబకాయిల రద్దు (రైటాప్)తో పోల్చితే మోడీ హయాంలో బడా కార్పొరేట్లు, అత్యంత సంపన్నులకు భారీ స్థాయిలో బ్యాంకు రుణాలు రద్దు (రైటాప్) కావడం నివ్వెరపరుస్తోంది. ప్రభుత్వంలోని పెద్దలకు, కార్పోరేట్ సంపన్నులకు మధ్యనున్న అవినాభావ సంబంధాలే పెద్ద మొత్తంలో పారుబాకీల రద్దుకు కారణమనే కోణంలో విమర్శలున్నాయి.బ్యాంకుల నుండి రుణాలు తీసుకున్న కంపెనీలు, వ్యక్తులు ఆ రుణాలను తిరిగి చెల్లించకపోతే వాటిని బ్యాంకులు మొండి బకాయి (జిఎన్‌పిఎ) లుగా మార్చుతాయి. స్థూల ఎన్‌పిఏ అంటే బ్యాంకులలో చెల్లించని అప్పుల మొత్తాన్ని సూచించడానికి ఉపయోగించే పదం. ఇది నిరర్థక రుణాలుగా వర్గీకరించబడుతుంది. నాలుగేళ్ల కాలవ్యవధి దాటిన ఎన్‌పిఎలను బ్యాంకులు రద్దు ( రైటాఫ్) చేసి బ్యాంకుల బ్యాలెన్స్ షీట్‌ల నుంచి తీసివేస్తాయి. బ్యాంకులు మొండి బకాయిలను రైటాఫ్ చేసిన ప్రతిసారి రుణాలను పూర్తిగా రద్దు చేసినట్లు కాదని వాటిని తిరిగి వసూలు చేయడానికి బ్యాంకులు వివిధ పద్ధతుల ద్వారా ప్రయత్నించి వసూలు చేస్తాయని ఆర్థిక మంత్రులు వల్లే వేయటం పరిపాటిగా మారిపోయింది.

వివిధ ఆర్థిక సంవత్సరాలలో రికవరీ అయిన పారు బకాయిల మొత్తం చాలా తక్కువ మొత్తాలలోనే ఉంటున్నది. వివిధ నివేదికల ప్రకారం రైటాఫ్ చేయబడిన బకాయిల రికవరీ 16 శాతానికి లోపునే ఉంటోంది. ఆర్‌బిఐ డేటా ప్రకారం 2014 తర్వాత బడా కార్పొరేట్లు, అపర కుబేరులు బ్యాంకులకు రుణాలను ఎగవేయటం స్పష్టంగా కనబడుతోంది. నీరవ్ మోడీ, విజయ్ మాల్యా, లలిత్ మోడీ, మోహిల్ చోక్సి బ్యాంకులను నిండా ముంచి విదేశాలకు పారిపోతున్న క్రమంలో కేంద్ర ప్రభుత్వం ప్రేక్షకపాత్ర వహించినట్లు విమర్శలు ఉన్నాయి. నేటికీ వారిని తిరిగి దేశానికి రప్పించడంలో ప్రభుత్వ చర్యలు నిరాశాజనకంగా ఉన్నాయి. దేశంలో ఆర్థిక నేరానికి పాల్పడి లండన్ పారిపోయిన విజయ్ మాల్యా ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను దేశం విడిచి వెళ్లే ముందు అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీకి చెప్పి వెళ్లినట్లు ఆరోపించాడు. పార్లమెంటులోనే జైట్లీని కలిసి తన ప్రయాణంపై సమాచారం ఇచ్చినట్లు విజయ్‌మాల్యా పేర్కొనడం సర్వత్ర చర్చకు దారితీసింది.

అనిల్ అంబానీ బ్యాంకు రుణాలకు సంబంధించి ఇటీవల వెలుగులోకి వచ్చిన కథనాలు బ్యాంకింగ్ వ్యవస్థనే ప్రశ్నార్థకం చేస్తున్నాయి. దేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకుల నుంచి తీసుకున్న వేలకోట్ల రూపాయలు మొండి బకాయిలుగా మారిపోయిన వైనం, అనిల్ అంబానీ కంపెనీలు బ్యాంకులను మోసగించిన పరిస్థితి దిగ్భ్రాంతి కలిగిస్తోంది. అనిల్ అంబానీకి సంబంధించిన ఆర్ కామ్, రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ సంస్థలు 2015 నుంచి ఎస్‌బిఐ, కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, యెస్ బ్యాంక్‌ల నుంచి తప్పుడు ధ్రువపత్రాలతో వేలకోట్ల రూపాయల రుణాలు పొందినట్లు వివిధ కథనాలు పేర్కొంటున్నాయి. ప్రభుత్వం ఇప్పుడే నిద్రలేచినట్లుగా నటిస్తూ అనిల్ అంబానీ సంస్థలపై ఇడి దాడులతో విషయాన్ని పక్కదారి పట్టిస్తోందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. సంపన్నుల నుంచి మొండి బకాయిలను వసూలు చేయడంలో ఉదాసీనంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఉద్దీపన పేరుతో పలు రాయితీలను ఇస్తోంది. పెట్టుబడులను పెంచడమనే సాకుతో 2019లో కార్పొరేట్ పన్నును 30% నుంచి 22 శాతానికి తగ్గించింది. ప్రభుత్వ చర్యలతో పారిశ్రామిక పెట్టుబడులలో ఏమాత్రం పురోగతి లేదు. కార్పొరేట్ పన్ను రాయితీతో కేంద్ర ప్రభుత్వం 1.84 లక్షల కోట్ల రూపాయలను నష్టపోయింది. ఏటా సగటున లక్ష కోట్లకు పైగా సంపన్నుల, ఎగవేతదారుల మొండి బకాయిలను రైటాఫ్ చేసుకుంటూపోతోన్న ప్రభుత్వం, అన్నదాతల బ్యాంకు రుణ బకాయిలపై దృష్టి పెట్టకపోవడం దారుణమైన పరిణామం. బిజెపి ప్రభుత్వం గడచిన పదేళ్లలో ఒక్కసారైనా బ్యాంకులలో రైతు రుణాలను మాఫీ చేసిన దాఖలాలు లేవు. దేశంలో అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు, చీడపీడలు, దిగుబడులు పడిపోవడం, కూలీల ఖర్చు పెరిగిపోవడం, పండిన పంటలకు గిట్టుబాటు ధర లభించకపోవడం లాంటి పరిస్థితులతో వ్యవసాయదారులు తీవ్రంగా నష్టపోయి అప్పుల పాలవుతున్నారు. రుణభారంతో వేలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) గణాంకాల ప్రకారం 2021లో 10,281, 2022లో 11,290 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. రైతుల పరిస్థితి రోజురోజుకూ దిగజారిపోతోన్న క్రమంలో బిజెపి ప్రభుత్వానికి దేశవ్యాప్తంగా రైతులను రుణ విముక్తులను చేయాలనే ఆలోచన రావడం లేదు. 2008లో యుపిఎ- 1 పాలనా కాలంలో సోనియా గాంధీ చొరవతో దేశవ్యాప్తంగా రైతుల రుణమాఫీ జరిగింది. ఆనాడు సుమారు 71 వేల కోట్ల రూపాయలతో రైతులను రుణ విముక్తులను చేయడం జరిగింది. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని వాగ్దానంతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఆ దిశలో చేసిన ప్రయత్నాలు శూన్యం. సామాన్య, మధ్యతరగతి ప్రజల సొమ్ముతోనే వ్యాపారంచేసే బ్యాంకులు వారికి రుణం కావాలంటే రకరకాల కాగితాలు, షూరిటీలు అడిగి పలు పర్యాయాలు తమ చుట్టూ తిప్పుకొని కొద్దిపాటి రుణాలు మంజూరు చేస్తున్నవి. కార్పొరేట్ పెట్టుబడిదారులకు రాజకీయ ప్రాబల్యంతో పిలిచి మరీ రుణాలు కట్టబెడుతున్నాయి. ఇవి సక్రమంగా వసూలు కాకపోవడంతో లక్షల కోట్ల రూపాయలు ప్రభుత్వ అండదండలతో రైటాఫ్ చేస్తూ వారి పేర్లను కనీసం బయట పెట్టలేకపోతున్నాయి. ప్రజల నుంచి డిపాజిట్ల రూపంలో సేకరించిన డబ్బును కార్పొరేట్ వర్గాలకు పందేరం వేస్తున్న బ్యాంకులు తిరిగి వాటిని వసూలు చేసుకోలేక రద్దు చేస్తుండటంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పేద, మధ్యతరగతి ప్రజలు బ్యాంకుల నుంచి తాము తీసుకున్న కొద్దిపాటి రుణానికి సంబంధించి ఒకటి, రెండు ఇఎంఐలు కట్టకపోతే వారి పేర్లను రచ్చ చేయడం నిత్యం జరిగే పని. మొండి బకాయిలు భారీగా పెరిగిపోవడం, లక్షల కోట్ల రూపాయలు రైటాఫ్ చేయడం వంటి కారణాల వల్ల ప్రభుత్వ రంగ బ్యాంకుల ఆర్థిక పరిస్థితి నానాటికీ దిగజారిపోయి సంక్షోభంలో కూరుకుపోతున్నాయి. బ్యాంకులు తమ నష్టాలను పూడ్చుకునేందుకు రకరకాల మార్గాలను ఎంచుకుంటున్నాయి. బ్యాంకులు కొత్తగా జారీ చేసే రుణాల మీద వడ్డీ రేట్లు పెంచుతున్నాయి. పొదుపు డిపాజిట్ల మీద వడ్డీ రేట్లు తగ్గిస్తున్నాయి. ఖాతాదారుల ఖాతాల నుంచి వివిధ చార్జీల పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితులలో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. వాస్తవంగా వివిధ కంపెనీలు లాభాలు సాధిస్తున్నప్పటికీ దివాలా తీసినట్లు తమ ఖాతా పుస్తకాలలో చూపి బ్యాంకులకు రుణాలు ఎగవేస్తూ, మరలా కొత్త కంపెనీల పేరుతో వందల కోట్ల రూపాయలను రుణాలుగా పొందుతున్నారు. ఇలాంటి సంస్థలపై, వ్యక్తులపై కేంద్ర ప్రభుత్వము, రిజర్వు బ్యాంకు అప్రమత్తంగా ఉండి కఠిన చర్యలు గైకొనాలి. రుణాల ఎగవేతదారులను, మొండి బకాయిదారులను, సంస్థలను గుర్తించి వారు తీసుకున్న అప్పులను తిరిగి రికవరీ చేసినప్పుడే బ్యాంకులు పరిపుష్టమవుతాయి. సామాన్య ప్రజలు బ్యాంకులలో దాచుకున్న సొమ్ముకు భద్రత చేకూరుతుంది.

## సంపాదకీయం

శుక్రవారం, ఆగస్టు 1, 2025

### సరోగసీ రాకెట్..

# లక్షల జాక్‌పాట్

మాతృత్వం! సృష్టిలోనే మహత్తరం. మాతృమూర్తి కావటం ప్రతి మహిళ గర్వకారణంగా భావిస్తుంది. ఎన్ని సిరిసంపదలు ఉన్నా బోసినవ్వుల పాపాయి ఇంటలేనిదే సంతృప్తి చెందలేరు. అలాగే పురుషుడికీ తండ్రి కావాలనే కోరిక ఉంటుంది. అయితే శారీరకమైన లోపాల కారణంగా గర్భధారణ జరగని సందర్భాల్లో ఆ దంపతుల మానసిక వేదనకు అంతు ఉండదు. అలాంటి వారికి మానసిక వేదనను దూరం చేసి, వారికి బిడ్డల్నిపొందే అవకాశం ఆధునిక శాస్త్ర సాంకేతిక విజ్ఞానం వల్ల కలుగుతోంది. అందులో భాగమే సరోగసీ (అద్దె గర్భం) విధానం. ఆలస్యంగా పెళ్లి కావడం, భరించలేని ఒత్తిడులు, మానసిక ప్రశాంతత లోపించడం, తీరికలేని జీవనవిధానం, ఆహారపు అలవాట్లు ఇవన్నీ సంతాన వైఫల్యానికి దారితీసిన కారణాలే. అటువంటి పరిస్థితుల్లో సరోగసీయే శరణ్యమవుతోంది. అండకణాలు, వీర్యకణాలతో ఫలదీకరణం చెందించిన తరువాత ఆ అండాలను వేరే తల్లిగర్భంలో ప్రవేశపెట్టి సంతానాన్ని పొందడాన్ని సరోగసీగా పిలుస్తున్నారు. ఒక్క ముక్కలో చెప్పాలంటే అద్దెతల్లుల గర్భాలద్వారా బిడ్డలను ప్రసవింపజేయడం. అయితే ఇప్పుడు సరోగసీ (%ంబతీతీశీస్త్రుఎం%) అన్నది స్నేహపూర్వకం కాక, ఫక్కా కొన్ని లక్షల రూపాయల వాణిజ్యంగా మారింది. అంతేకాదు సరోగసీ పేరుతో శిశువిక్రయాల దందా సాగుతోంది. దానికి ప్రత్యక్ష ఉదాహరణ యూనివర్శల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ వ్యవహారం. ఇటువంటి దందాకు అడ్డుకట్ట వేయడానికి కేంద్ర ప్రభుత్వం 2021లో ది సరోగసీ (రెగ్యులేషన్) యాక్ట్‌ను అమలులోకి తీసుకు వచ్చింది. దీంతో ప్రభుత్వ అనుమతితోనే సంబంధీకుల ద్వారా బిడ్డలు పొందే అవకాశం ఉంది. అయితే దేశ వ్యాప్తంగా సంతాన లేమి పెరిగిపోవడంతో 2023లో ఈ చట్టంలో ప్రభుత్వం కొన్ని మార్పులు చేసింది. దీని ప్రకారం సంతానాన్ని కోరుకునే దంపతులు అండ కణం, వీర్యం దానంగా పొందే విధానం ద్వారా తీసుకునే అవకాశం కల్పించింది. భార్యలో లోపం ఉంటే దాత అయిన మహిళ నుంచి అండకణం, భర్తలో లోపం ఉంటే దాత అయిన పురుషుడి నుంచి వీర్యం తీసుకోవచ్చు. ఈ వ్యవహారంలో ఎక్కడా ఆర్థిక లావాదేవీలు, క్రయవిక్రయాలకు ఆస్కారం ఉండకూడదు. కానీ ఇప్పుడు ఈ నిబంధనలకు విరుద్ధంగా కేవలం సంపాదనే లక్షంగా దేశవ్యాప్తంగా అనేక అక్రమ కేంద్రాలు వెలిశాయి. యువకులు అందించే వీర్యం (స్పెర్మ్) కన్నా యువతులు అందించే అండకణం (ఎగ్) డిమాండ్ ఎక్కువగా ఉండటంతో అండకణం దాతకు రూ. 25 వేల నుంచి రూ. 30 వేల వరకు, స్మెర్మ్ దాతకు వెయ్యి నుంచి రూ. 5 వేలు వరకు చెల్లిస్తున్నారు. ఒక్కో అద్దె గర్భంకోసం రూ. 4 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు చెల్లిస్తున్నారు. అద్దెగర్భం మోసే తల్లులు ఆంధ్రప్రదేశ్, బీహార్, ఢిల్లీ, పశ్చిమబెంగాల్, నేపాల్ నుంచి కూడా వస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 379 ప్రైవేట్ ఫెర్టిలిటీ, సరోగసీ సెంటర్లు ఉండగా, అందులో 292 కేంద్రాలు అక్రమ దందా నడుపుతున్నాయని తేలింది. సికింద్రాబాద్‌లోని యూనివర్శల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ఓ జంటను మోసగించడం తెలుగు రాష్ట్రాల్లో ప్రకంపనలు సృష్టించింది. ఈ సెంటర్ కేంద్రంగా శిశు విక్రయాలు సాగుతున్నట్టు బయటపడింది. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా అట్లూరి నమ్రత, అలియాస్ పచ్చిపాల నమ్రత మరో వైద్యురాలి పేరుతో ఈ రాకెట్‌ను సాగిస్తోంది. సంతానం కోసం వచ్చేవారికి ఎలాంటి అనుమతులు, నిబంధనలతో పనిలేకుండా సరోగసీ చేస్తామని చెప్పి లక్షల్లో వసూలు చేస్తున్నారు. సరోగసీ లేకుండా నిరుపేద దంపతులకు చెందిన పిల్లల్ని అప్పగిస్తున్నారు. రాజస్థాన్‌కు చెందిన ఓ జంటకు ఇలాగే సరోగసీ లేకుండా మోసగించడంతో శిశువు పోలికలపై అనుమానంవచ్చి ఢిల్లీలో డిఎన్ఎ టెస్టులు చేయడంతో అసలు బండారం బయటపడింది. సరోగసీ పేరుతో రాజస్థాన్ దంపతుల నుంచి రూ. 30.25 లక్షలు గుంజినట్టు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. దీంతో తెలంగాణ రాష్ట్రమంతా ఐవిఎఫ్, సరోగసీ కేంద్రాల్లో తనిఖీలు సాగుతున్నాయి. ఇతర దేశాల కన్నా భారత దేశంలో సరోగసీకి అయ్యే ఖర్చు తక్కువ కావడంతో విదేశాల దంపతులు కూడా భారతదేశానికి వచ్చి సరోగసీ చేయించుకోవడం ఎక్కువైంది. ఈ వాణిజ్య సరోగసీని 2015 లో కేంద్రం నిషేధించింది. ఐక్యరాజ్యసమితి అధ్యయనం ప్రకారం భారత దేశంలో 3000 కన్నా ఎక్కువ సంఖ్యలో సంతానోత్పత్తి క్లినిక్‌లు ఉన్నాయని తేలింది.

సూర్యసేన
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9951241048




# మళ్లీ భగ్గుమన్న బంగారం ధరలు...



**ముంబై, జూలై, 31 (సూర్యసేన ప్రతినిధి):** రానున్న రోజుల్లో పండలల సీజన్ మొదలవుతుంది. ఇప్పుడు ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నాయని బులియన్ మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ఈ నేపథ్యంలో బంగారం ప్రియులు కొనుగోళ్ల విషయంలో ఆలోచనలో పడిపోయారు. బులియన్ మార్కెట్లో బంగారం ధరలు ఎప్పటికప్పుడు మారుతున్నాయి. ఒక స్వల్పంగా పెరిగితో మరో రోజు అంతకు రెట్టింపుగా పెరుగుతోంది. జూలై 29న ఉదయం 6 గంటల సమయానికి బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. అంటే తులం బంగారం ధర 99 వేల్లోనే ట్రేడయ్యింది. కానీ మధ్యాహ్నం 12 గంటల సమయానికి పరిశీలిస్తే భారీగా ఎగబాకింది. బంగారం కొనుగోలు చేసే మహిళలకు గట్టి షాకిచ్చింది.

ఇప్పుడు 24 క్యారెట్ల పది గ్రాముల ధరపై ఏకంగా 660 రూపాయలు పెరిగి 1 లక్షా 480 రూపాయల వద్ద కొనసాగుతోంది. అదే 22 క్యారెట్ల 10 గ్రాములపై 600 రూపాయల మేరకు పెరిగి తులం ధర 92,210 వద్ద కొనసాగుతోంది. ఇక వెండి విషయానికొస్తే నేనుందుకు తగ్గాలే అన్నట్లుగా కిలో వెండిపై వెయ్యి రూపాయల వరకు పెరిగి ప్రస్తుతం కిలో వెండి ధర 1 లక్షా17 వేల రూపాయల వద్ద నమోదైంది. ఇక చెన్నై, హైదరాబాద్, కోల్‌కతా నగరాల్లో అయితే 1 లక్షా 27 వేల వరకు ఉంది. తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు మరోసారి భారీగా పెరిగాయి.

గత కొద్ది రోజులుగా స్వల్పంగా తగ్గిన ఈ పసిడి ధరలు తాజాగా ఊహించని రీతిలో మళ్లీ ఎగబాకాయి. మార్కెట్‌లో ప్రస్తుతం బంగారం కొనాలంటేనే భయపడిపోతున్నారు. సామాన్యులకు సైతం అందని ద్రాక్షలా మారిపోయింది. హైదరాబాద్, విజయవాడ వంటి ప్రధాన నగరాల్లో బంగారం ధరలు లక్ష రూపాయలు దాటేశాయి. పండుగ సీజన్ మొదలవుతున్న నేపథ్యంలో బంగారం ధరలు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని బులియన్ మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా వినాయక చవితి, దసరా, దీపావళి వంటి ప్రధాన పండుగలకు రానున్నాయి. ఈ నేపథ్యంలో ధరలు మరింత భగ్గుమనేలా ఉంటాయని చెబుతున్నారు. ఇప్పటికే బంగారం కొనాలంటేనే భారంగా మారిన మహిళలకు.. మున్ముందు గ్రాము కొనాలన్న కూడా కొనలేని పరిస్థితి ఉండే అవకాశం ఉంది. మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపు వంటి అంశాలు బంగారం ధరలపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. రూపాయి విలువ డాలర్ తో పోలిస్తే తగ్గినప్పుడు, బంగారం దిగుమతి ఖరీదైనదిగా మారుతుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అప్పట్లో విధించిన టారిఫ్ సుంకాలు ఆగస్టు 1 నుంచి మళ్లీ అమల్లోకి రానున్న నేపథ్యంలో పెట్టుబడిదారులు బంగారాన్ని సురక్షిత ఆస్తిగా పరిగణిస్తున్నారు.

## ఓలా–ఉబర్‌లకు ఎదురుదెబ్బ..
## ఆ ప్రభుత్వం కొత్త ట్యాక్సీ సేవ యాప్



**ముంబై, జూలై, 31 (సూర్యసేన ప్రతినిధి):** ఇన్‌స్టిట్యూట్ ఫర్ ట్రాన్స్‌పోర్ట్ టెక్నాలజీ (మిత్రా), కొన్ని ప్రైవేట్ టెక్నాలజీ కంపెనీల సహాయంతో ఈ యాప్‌ను తయారు చేస్తున్నట్లు రవాణా మంత్రి ప్రతాప్ సర్నాయక్ తెలిపారు. ఈ యాప్ తుది సమీక్ష ఆగస్టు 5న మంత్రిత్వ శాఖలో జరుగుతుంది. మహారాష్ట్ర ప్రభుత్వం త్వరలో తన సొంత యాప్ ఆధారిత టాక్సీ సేవను ప్రారంభించబోతోంది. ఓలా, ఉబర్ వంటి పెద్ద కంపెనీల ఏకపక్షాన్ని అంతం చేయడమే దీని లక్ష్యం. ఈ కొత్త సేవలో టాక్సీలు, ఆటో రిక్షాలు, బైక్ టాక్సీలు ఉంటాయి. ఓలా–ఉబర్, ఇతర ప్రైవేట్ కంపెనీల కంటే ఈ సేవ చౌకగా ఉంటుందని, యువతకు కొత్త ఉపాధి అవకాశాలను కూడా సృష్టిస్తుందని రవాణా మంత్రి అన్నారు. ఈ యాప్ పేరును నిర్ణయించే ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. జై మహారాష్ట్ర, మహా–రైడ్, మహా–యాత్రి, మహా–గో వంటి కొన్ని పేర్లు షార్ట్‌లిస్ట్ చేసింది. వీటిలో తుది పేరును ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ సంయుక్తంగా నిర్ణయిస్తారు. మహారాష్ట్ర ఇన్‌స్టిట్యూట్ ఫర్ ట్రాన్స్‌పోర్ట్ టెక్నాలజీ (మిత్రా), కొన్ని ప్రైవేట్ టెక్నాలజీ కంపెనీల సహాయంతో ఈ యాప్‌ను తయారు చేస్తున్నట్లు రవాణా మంత్రి ప్రతాప్ సర్నాయక్ తెలిపారు. ఈ యాప్ తుది సమీక్ష ఆగస్టు 5న మంత్రిత్వ శాఖలో జరుగుతుంది. దీనిలో ఎమ్మెల్యే ప్రవీణ్ డెరేకర్, సాంకేతిక నిపుణులు యాప్ లక్షణాలను తనిఖీ చేస్తారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ యాప్ సేవను ప్రారంభిస్తున్నారు. ఈ పథకం మహారాష్ట్రలోని వేలాది మంది యువతను ఉపాధి కల్పిస్తుందని మంత్రి సర్నాయక్ అన్నారు. హిందూస్తాన్ టైమ్స్ నివేదిక ప్రకారం, ఈ యాప్ సేవలో చేరాలనుకునే నిరుద్యోగ యువతకు ముంబై బ్యాంక్ 10% వడ్డీ రేటుకు కారు రుణాలను అందిస్తుంది.

## రూ.2వేలకు పైగా యూపీఐ పేమెంట్లపై జీఎస్టీ..?




**ముంబై, జూలై, 31 (సూర్యసేన ప్రతినిధి):** యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) ద్వారా డైలీ కోట్లాది రూపాయల లావాదేవిలు జరుగుతున్నాయి.. ప్రపంచంలోనే అత్యధికంగా యూపీఐ పేమెంట్లు చేసే దేశంగా భారత్ అగ్రస్థానంలో కొనసాగుతోంది.. అయితే.. ఇప్పటివరకు యూపీఐ పేమెంట్స్‌కు ఆర్బీఐ ఎటువంటి ఛార్జీలు విధించడం లేదు. గతంలో యూపీఐ పేమెంట్స్‌కు ఛార్జీలు వేస్తారని ప్రచారం జరిగినా.. అటువంటిది ఏమి లేదని కేంద్రప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) ద్వారా డైలీ కోట్లాది రూపాయల లావాదేవిలు జరుగుతున్నాయి.. ప్రపంచంలోనే అత్యధికంగా యూపీఐ పేమెంట్లు చేసే దేశంగా భారత్ అగ్రస్థానంలో కొనసాగుతోంది.. అయితే.. ఇప్పటివరకు యూపీఐ పేమెంట్స్‌కు ఆర్బీఐ ఎటువంటి ఛార్జీలు విధించడం లేదు. గతంలో యూపీఐ పేమెంట్స్‌కు ఛార్జీలు వేస్తారని ప్రచారం జరిగినా.. అటువంటిది ఏమి లేదని కేంద్రప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది.. ఈ తరుణంలోనే.. ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా యూపీఐ పేమెంట్స్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. యూపీఐ ద్వారా పూర్తిగా ఉచిత డిజిటల్ లావాదేవీల శకం శాశ్వతంగా ఉండకపోవచ్చంటూ పేర్కొన్నారు. డిజిటల్ చెల్లింపుల మౌలిక సదుపాయాలను కొనసాగించాలంటే ఎవరోఒకరు ఖర్చును భరించాల్సి ఉంటుందని.. దీంతో ఉచిత యూపీఐ లావాదేవీలు శాశ్వతంగా ఉండవని ఆర్బీఐ గవర్నర్ వ్యాఖ్యానించారు. ఇటీవల, =దీ× గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఖూ× లావాదేవీలపై ఛార్జీలు విధించడం గురించి మాట్లాడంతో.. రాబోయే కాలంలో, ప్రభుత్వం అలాంటి లావాదేవీలపై ఛార్జీలు విధించవచ్చని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సోషల్ మీడియాతోపాటు.. కొన్ని మీడియా నివేదికలు కూడా ప్రభుత్వం రూ.2000 కంటే ఎక్కువ ఖూ× లావాదేవీలపై +ూ విధించాలని యోచిస్తోందని ప్రసారం చేశాయి.

## భారత్‌తో ట్రేడ్ డీల్ ఇంకా కుదరలేదు ఆగస్టు 1 లోపు ఒప్పందం కుదరకపోతే..




**ముంబై, జూలై, 31 (సూర్యసేన ప్రతినిధి):** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సుంకాల విధింపులో బిజీగా ఉన్నారు. మిత్ర దేశం, శత్రు దేశం అని చూడకుండా అన్ని దేశాలపై సుంఖాలు బాదేస్తున్నారు. దారికి వచ్చారా ఒకే.. లేదంటే కాచుకోండి అంటూ హెచ్చరిస్తున్నారు. ట్రేడ్ డీల్ కుదరకపోతే దబిడి దిబిడి అంటున్నారు ట్రంప్. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సుంకాల విధింపులో బిజీగా ఉన్నారు. మిత్ర దేశం, శత్రు దేశం అని చూడకుండా అన్ని దేశాలపై సుంఖాలు బాదేస్తున్నారు. దారికి వచ్చారా ఒకే.. లేదంటే కాచుకోండి అంటూ హెచ్చరిస్తున్నారు. ట్రేడ్ డీల్ కుదరకపోతే దబిడి దిబిడి అంటున్నారు ట్రంప్. భారత్‌తో వాణిజ్య ఒప్పందం ఇంకా కుదరలేదన్నారు ట్రంప్. ఆగస్టు 1 లోపు ఒప్పందం కుదరకపోతే గరిష్ఠంగా 25 శాతం సుంకాలు విధించే అవకాశం ఉందన్నారు. 20 నుంచి 25 శాతం సుంకాలు విధించే యోచనలో ఉన్నామని స్పష్టం చేశారు అమెరికా అధ్యక్షుడు. ఇతర దేశాలతో పోలిస్తే భారత్ తమపై భారీగా సుంకాలు విధించిందని ట్రంప్ ఆక్షేపించారు. ఆగస్టు 1 సుంకాల విడుదల లిస్టులో యూరోపియన్ యూనియన్, మెక్సికో ఉన్నాయి. జుఖ నుంచి కంపెనీలు కొట్టు కట్టేసి, అమెరికా బాట పట్టేలా వ్యూహం పన్నారు ప్రపంచపు పెద్దన్న. ఇక మన దేశంపై ట్రంప్ బాదుడు తగ్గించడానికి మనవాళ్లు చర్చల మంత్రం పఠిస్తున్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ తాజా కామెంట్స్ ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇప్పటికే యూరోపియన్ యూనియన్, మెక్సికో ఉత్పత్తులపై 30 శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఆగస్టు 1వ తేదీ నుంచే ఈ సుంకాలు అమల్లోకి వస్తాయని వెల్లడించారు. అక్రమ వలసదారులు, మత్తు పదార్థాలు అమెరికాలోకి ప్రవేశించకుండా నిరోధించడానికి మెక్సికో ప్రభుత్వం తమకు చక్కగా సహకరిస్తోందని, ఆ దేశానికి రాసిన లేఖలో ట్రంప్ ప్రశంసించారు. యూరోపియన్ యూనియన్‌లో 27 సభ్య దేశాలు ఉన్నాయి. ఈయూ నుంచి వాహన, ఔషధ, వైద్య కంపెనీలు అమెరికాకు తిరిగి వచ్చేలా, వాళ్లపై భారీగా టారిఫ్ వడ్డించారు ట్రంప్. పన్నుల భారం తట్టుకోలేక ఆయా కంపెనీలు అమెరికాలో తమ ఉత్పత్తులను తయారు చేస్తాయని ఈ ఎత్తుగడ పన్నారు ట్రంప్. ఇప్పటిదాకా 24 దేశాలతోపాటు ఈయూపై టారిఫ్‌లను ప్రకటించారు. మరికొన్ని దేశాలపై సుంకాలను త్వరలో ప్రకటించే అవకాశం ఉంది. ఏ రెండు దేశాల మధ్యనైనా సరే టారిఫ్‌లు ఒకేరకంగా ఉండాలని ట్రంప్ వాదిస్తున్నారు. ఒక దేశం నుంచి వచ్చే దిగుమతులపై అధికంగా సుంకాలు వసూలు చేస్తూ.. అదే దేశానికి ఎగుమతయ్యే మన ఉత్పత్తులపై సుంకాలు తక్కువగా ఉండాలని కోరుకోవడం న్యాయం కాదంటున్నారు ట్రంప్.

## పీ అండ్ జీ పగ్గాలు భారతీయుడి చేతికి...




**ముంబై, జూలై, 31 (సూర్యసేన ప్రతినిధి):** మరో ప్రముఖ బహుళజాతి కంపెనీకి భారతీయుడు సారథ్యం వహించనున్నారు. అమెరికన్ ఎఫ్‌ఎంసీజీ దిగ్గజం ప్రాక్టర్ అండ్ గాంబుల్ (పీ అండ్ జీ) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా శైలేష్ జెజురికర్ నియమితులయ్యారు. 58 ఏళ్ల జెజురికర్ వచ్చే ఏడాది జనవరి 1 నుంచి కొత్త బాధ్యతలను చేపట్టనున్నారు. 1989లో ఈ కంపెనీలో అసిస్టెంట్ బ్రాండ్ మేనేజర్‌గా చేరిన శైలేష్.. అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చారు. గత ఆరేళ్లుగా కంపెనీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ప్రముఖ లిఫ్టుల తయారీ సంస్థ ఓటిస్ ఎలివేటర్స్ కంపెనీ బోర్డు సభ్యుడిగా కూడా కొనసాగుతున్నారు. నాయకత్వ మార్పులో భాగంగా పీ అండ్ జీ ప్రస్తుత సీఈఓ జాన్ మోల్లెర్ స్థానంలో శైలేష్ నియమితులయ్యారు. ఈ అక్టోబరులో జరగనున్న వాటాదారుల సమావేశంలో డైరెక్టర్ పదవికి పోటీ చేసేందుకు సైతం కంపెనీ బోర్డు జెజురికర్‌ను నామినేట్ చేసినట్లు పీ అండ్ జీ తెలిపింది.

# ఐటి పరిశ్రమలో ఇక కోతలే.....!



**ముంబై, జూలై, 31 (సూర్యసేన ప్రతినిధి):** భారత ఐటి రంగంలో మరిన్ని ఉద్వాసనలు చోటు చేసుకోనున్నాయని ఐటి సేవల కంపెనీలకు ప్రాతినిధ్యం వహించే నాస్కామ్ అంచనా వేసింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పరిశ్రమలో పెను మార్పులు వస్తున్నాయని పేర్కొంది. ఈ దశలో రాబోయే నెలల్లో మరిన్ని ఉద్యోగ కోతలు జరిగే అవకాశం ఉందని నాస్కామ్ మంగళవారం ఓ రిపోర్ట్‌లో హెచ్చరించింది. దేశంలోనే అతిపెద్ద ఐటి కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) ప్రపంచ వ్యాప్తంగా 2 శాతానికి సమానమయ్యే 12,000 మందిపై వేటు వేస్తోన్న నేపథ్యంలో నాస్కామ్ ప్రకటనకు ప్రాధాన్యం సంతరించుకుంది. "ప్రపంచవ్యాప్తంగా క్లయింట్‌లు ఐటి సేవల నుండి వేగవంతమైన, సౌలభ్యమైన, ఆవిష్కరణాత్మక ఫలితాలను డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఐటి కంపెనీలు కృత్రిమ మేధా (ఎఐ), ఆటోమేషన్‌పై దృష్టి పెడుతున్నారు. కొన్ని సాంప్రదాయ నైపుణ్యాలకు కాలం చెల్లుతోంది. ఉద్యోగులు కెరీర్ మార్పులు లేదా నైపుణ్య అభివృద్ధి దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉంది. టిసిఎస్ ఇటీవల 12,000 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ప్రకటించడం ఈ ధోరణికి ఉదాహరణ. ఇతర ఐటి కంపెనీలు కూడా ఇలాంటి చర్యలు చేపట్టే అవకాశం ఉంది." అని నాస్కామ్ తెలిపింది. ఎఐ ప్రధానంగా మారుతోన్న నేపథ్యంలో నిర్దిష్ట నైపుణ్యాలు, అత్యంత ప్రత్యేక నైపుణ్యాల కోసం నియామకాలపె కంపెనీలు దృష్టి సారిస్తాయని నాస్కామ్ పేర్కొంది. ఈ మార్పులు స్వల్పకాలిక ఉద్యోగ నష్టాలకు దారితీసినప్పటికీ, కొత్త ఉద్యోగ అవకాశాలు సృష్టించబడుతాయని ఆశాభావం వ్యక్తం చేసింది. ఆటో పరిశ్రమ ఎఐ, ఆటోమేషన్ ద్వారా గణనీయమైన మార్పులకు లోనవుతోంది. ఇది స్వల్పకాలంలో ఉద్యోగ కోతలకు దారితీసినప్పటికీ, నిరంతర అధ్యయనం, నైపుణ్యాభివృద్ధి ద్వారా కొత్త ఉద్యోగ అవకాశాలు సృష్టించబడుతాయని.. ఈ క్రమంలో ఐటి నిపుణులు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తమ స్కిల్స్‌ను ఎప్పటికప్పుడు పెంచుకోవాలని నాస్కామ్ సూచించింది.

ఈ దశలో రాబోయే నెలల్లో మరిన్ని ఉద్యోగ కోతలు జరిగే అవకాశం ఉందని నాస్కామ్ మంగళవారం ఓ రిపోర్ట్‌లో హెచ్చరించింది. దేశంలోనే అతిపెద్ద ఐటి కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) ప్రపంచ వ్యాప్తంగా 2 శాతానికి సమానమయ్యే 12,000 మందిపై వేటు వేస్తోన్న నేపథ్యంలో నాస్కామ్ ప్రకటనకు ప్రాధాన్యం సంతరించుకుంది. ఐటి పరిశ్రమకు ఇది ఓ మలుపు సమయని పేర్కొంది. "ప్రపంచవ్యాప్తంగా క్లయింట్‌లు ఐటి సేవల నుండి వేగవంతమైన, సౌలభ్యమైన, ఆవిష్కరణాత్మక ఫలితాలను డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఐటి కంపెనీలు కృత్రిమ మేధా (ఎఐ), ఆటోమేషన్‌పై దృష్టి పెడుతున్నారు.

2nd ANNIVERSARY

## సస్పెన్స్, థ్రిల్లర్ మూవీ



మహాలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్‌లో కృష్ణ వంశీ వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా చేసిన తోట శ్రీకాంత్ కుమార్ రచన, దర్శకత్వంలో పప్పు బాలాజీ రెడ్డి నిర్మించిన చిత్రం 'థాంక్యూ డియర్'. ఈ చిత్రంలో ధనుష్ రఘుముద్రి హీరోగా, హెబ్బా పటేల్, రేఖ నిరోషా హీరోయిన్లుగా నటిస్తున్నారు. సస్పెన్స్, థ్రిల్లర్, కమర్షియల్ ఎలిమెంట్స్‌తో రూపొందిన ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో డైరెక్టర్ శ్రీకాంత్ తోట మాట్లాడుతూ ఈ సినిమాను ప్రపంచంలోని ఓ బర్నింగ్ పాయింట్‌ను తీసుకొని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో కలిపి ఫ్యామిలీ అంతా చూసే విధంగా తెరకెక్కించామని అన్నారు. నిర్మాత బాలాజీ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రేక్షకులను ఈ చిత్రం ఆకట్టుకుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో హీరో ధనుష్ రఘుముద్రి, హీరోయిన్ రేఖ నిరోషా, పునీత్, సుభాష్ పాల్గొన్నారు.

## హీరోయిన్‌కి చేదు అనుభవం.. మ్యాచ్ కోసం వెళితే.. భారీ చోరీ



ప్రతిష్టాత్మక వింబుల్డన్ మ్యాచ్‌లు ఈ మధ్యే ముగిసిన విషయం తెలిసిందే. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లు చూసేందుకు అభిమానులు కోకొల్లలుగా వెళ్లారు. ఎంతో మంది సెలబ్రిటీలు కూడా అభిమానులతో కలిసి మైదానంలో ఈ టెన్నీస్ మ్యాచులు వీక్షించారు. అలా వింబుల్డన్ మ్యాచులు చూసేందుకు వెళ్లిన వాళ్లలో ప్రముఖ బాలీవుడ్ నటి ఊర్వశి రౌటేలా కూడా ఉంది. లండన్‌లో జరిగిన వింబుల్డన్ మ్యాచులు చూసేందుకు వెళ్లిన ఈ బ్యూటీకి చేదు అనుభవం ఎదురైంది. లండన్‌లోని గాట్విక్ విమానాశ్రయంలో తన ఖరీదైన అభరణాలు ఉన్న సూట్‌కేస్‌ను ఊర్వశి పోగొట్టుకుంది. దాదాపు 70 లక్షల విలువైన ఆభరణాలు ఉన్న సూట్‌కేసు చోరీకి గురైనట్లు ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. విమానాశ్రయ అధికారులు తనకు ఎలాంటి సహాయం చేయలేదని ఆమె పేర్కొంది. ఈ విషయాన్ని సోషల్‌మీడియా ద్వారా పంచుకుంది. విమానాశ్రయంలో భద్రత లోపాన్ని ప్రస్తావించింది. ప్లాటినం ఎమిరేట్స్ సభ్యురాలిగా ఎయిర్‌పోర్టులో తన వింబుల్డన్‌కు గ్లోబల్ ఆర్టిస్ట్‌గా హాజరయ్యానని.. ముంబై నుంచి గాట్విక్ చేరుకోగా ఎయిర్‌పోర్టులో తన బ్యాగ్ దొంగిలించారని వెల్లడించింది. బ్యాగ్‌తో పాటు టికెట్ వివరాలను పంచుకుంది. తన బ్యాగ్ తనకు త్వరగా తిరిగి వచ్చేలా సహాయం చేయాలని స్థానిక పోలీసులను విజ్ఞప్తి చేసింది.

# రొమాంటిక్‌గా 'ఊపిరి ఊయలలాగా...



యష్ రాజ్ ఫిలిమ్స్ నిర్మించిన 'వార్ 2' నుంచి మొదటి ట్రాక్ విడుదలైంది. సూపర్ స్టార్స్ అయిన హృతిక్ రోషన్, కియారా అద్వానీలపై తీసిన ఈ రొమాంటిక్ పాట 'ఊపిరి ఊయలలాగా' ఇప్పుడు సోషల్ మీడియాలో సందడి చేస్తోంది. 'బ్రహ్మాస్త్ర'లోని బ్లాక్‌బస్టర్ పాట 'కేసరియా' పాటని కంపోజ్ చేసిన టీం ఈ రొమాంటిక్ సాంగ్‌ను రూపొందించారు. హిందీలో ఈ పాటకు ప్రీతమ్ బాణీ, అమితాబ్ భట్టాచార్య లిరిక్స్, అరిజిత్ సింగ్ గాత్రాన్ని అందించారు. ఇక తెలుగులో ఈ పాటకు చంద్రబోస్ సాహిత్యం అందించారు. తెలుగులో ఈ పాటను శాశ్వత్ సింగ్, నిఖితా గాంధీ ఆలపించారు. హృతిక్, కియారా మధ్య బ్యూటీఫుల్ కెమిస్ట్రీ, పాటను తెరకెక్కించిన విధానం, లోకేషన్స్ అన్నీ కూడా అద్భుతంగా ఉన్నాయి. కియారా పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేసిన ఈ పాట అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఆదిత్య చోప్రా నిర్మించిన 'వార్ 2' ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా హిందీ, తెలుగు, తమిళ భాషలలో విడుదల కానుంది.

# ఆకట్టుకుంటున్న పవర్‌హౌస్ సాంగ్



సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న 'కూలీ'కి లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రతిష్టాత్మక సన్ పిక్చర్స్ బ్యానర్ నిర్మించిన కూలీలో కింగ్ నాగార్జున పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. అలాగే బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్‌ఖాన్ మరో ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్లు, టీజర్లు, సాంగ్స్ సినిమాపై భారీ క్రేజ్‌ను నెలకొల్పాయి. చికిటు, మోనికా సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. తాజాగా మేకర్స్ కూలీ నుంచి పవర్‌హౌస్ సాంగ్ రిలీజ్ చేశారు. రాక్ స్టార్ అనిరుధ్ ఈ పాటని పవర్ ప్యాక్ సెన్సేషనల్ నెంబర్‌గా కంపోజ్ చేశారు. రాంబాబు గోసాల రాసిన లిరిక్స్ సూపర్ స్టార్ రజనీ ఇమేజ్‌కి సరిగ్గా సరిపోయింది. అరివు, కోరస్ గాత్రం మైమరపిస్తోంది. అందరినీ ఆకట్టుకుంటున్న ఈ సాంగ్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. డి. సురేష్ బాబు, దిల్ రాజు, సునీల్ నారంగ్, భరత్ నారంగ్ యాజమాన్యంలోని ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఏషియన్ మల్టీప్లెక్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కూలీ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకుంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ గ్రాండ్‌గా విడుదల చేయనుంది. ఈ చిత్రంలో సత్యరాజ్, సౌబిన్ షాహిర్, ఉపేంద్ర, శ్రుతీ హాసన్, మహేంద్రన్ వంటి ప్రముఖులు కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కలానిధి మారన్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

## ఒటిటిలోకి సుహాస్ కొత్త చిత్రం.. ఎక్కడ చూడొచ్చంటే..



షార్ట్ ఫిలిమ్స్‌లో నటించి.. తన ప్రతిభతో అందరినీ మెప్పించి.. వెండితెరపై సక్సెస్‌ఫుల్ హీరోగా దూసుకుపోతున్నాడు సుహాస్. అతడు నటించిన లేటెస్ట్ చిత్రం 'ఓ భామ.. అయ్యో రామ'. ఈ సినిమాలో మాళవిక మనోజ్ హీరోయిన్. ఈ నెల 11వ తేదీన విడుదలైన ఈ సినిమా ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు అందుకుంది. కామెడీతో పాటు ఎమోషన్స్ కలిసి ఈ సినిమా సుహాస్ ఖాతాలో మరో హిట్‌గా నిలిచింది. ఇక ఈ సినిమా ఒటిటిలో సందడి చేసేందుకు సిద్ధమైంది. ప్రముఖ ఒటిటి సంస్థ ఈటివి విన్‌లో ఈ సినిమా ఆగస్టు 1వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఇందుకు సంబంధించి ఒటిటి సంస్థ ఓ పోస్టర్‌ని విడుదల చేసింది. ఇక ఈ సినిమాకి రామ్ గోదల దర్శకత్వం వహించగా.. రాధన్ సంగీతం అందించారు. అలీ, అనిత, పృథ్వీ, ప్రభాస్ శ్రీను తదితరులు నటించారు.

## పదింతల లాభాలిస్తున్న సినిమా ఇదొక్కటే

ఇప్పుడున్న పరిస్థితుల్లో స్టార్ పవర్ తో సంబంధం లేకుండా సినిమా చిన్నదైనా పెద్దదైనా పెట్టుబడి వస్తే చాలు భగవంతుడాని నిర్మాతలు కోరుకుంటున్నారు. లాభాలు వస్తే అదృష్టం అన్నట్టు. కానీ సైయారా మాత్రం రూపాయికి పది రూపాయలు లాభం పంచుతూ డిస్ట్రిబ్యూటర్లను కనక వర్షంలో ముంచెత్తుతోంది. ఓవర్సీస్ లో చావా ఫైనల్ రన్ ని కేవలం రెండు వారాల్లోనే దాటేయడం చూసి బయ్యర్లకు నోటమాట రావడం లేదు. చావా 91 కోట్లు వసూలు చేస్తే సైయారా 94 కోట్లు దాటేసి వంద మార్కు వైపు పరుగులు పెడుతోంది. అసలు ఎక్కడ ఎప్పుడు ఆగుతుందో ఎవరికి అంతు చిక్కడం లేదు. అంతగా దుమారం రేపుతోంది. ఇంతా చేసి సైయారాకు అయిన బడ్జెట్ కేవలం 30 కోట్లు. ఇప్పటిదాకా 400 కోట్ల గ్రాస్ దాటిపోయింది. అర సహస్రం ఈ వీకెండ్ లో అయిపోతుంది. దీని తర్వాత కొత్త రిలీజులు హరిహర వీరమల్లు, మహావతార్ నరసింహ, సామ్రాజ్య, సన్నాఫ్ సర్దార్ 2, ధఢక్ 2 లాంటివి ఎన్ని వచ్చినా, వస్తున్నా సైయారా మాత్రం జోరు కొనసాగిస్తూనే ఉంది. నిర్మాణ భాగస్వామిగా ఉన్న యష్ రాజ్ ఫిలిమ్స్ మార్కెటింగ్ ప్లాన్ బ్రహ్మాండంగా వర్కౌట్ అయ్యింది. మొదటి రోజు ఆఫర్లు ఇచ్చి వదిలేస్తే తర్వాత జనం వద్దన్నా ఎగబడుతున్న వైనం బాక్సాఫీస్ వద్ద కనిపిస్తోంది.



ఉత్తరాది రాష్ట్రాల్లో అయితే మరీ దూసుకెళ్ళిపోతోంది. విచిత్రం ఏంటంటే తెలుగు రాష్ట్రాల జిల్లా కేంద్రాలు, నగరాల్లో సైయారాని థర్డ్ వీక్ లోనూ కొనసాగిస్తున్నారు. ఇది ఒక కరంగా రేర్ ఫీట్ అని చెప్పాలి. ఎందుకంటే షారుఖ్, సల్మాన్ లాంటి వాళ్లే ఇంత లాంగ్ రన్ ని మైంటైన్ చేయలేక ఇబ్బంది పెడుతున్న ట్రెండ్ లో ఒక కొత్త జంట నటించిన లవ్ స్టోరీ ఇంత సెన్సేషన్ కావడం వింత కాక మరేమిటి. ఆహాన్ పాండే ఒక్కసారిగా హాట్ కేక్ అయిపోయాడు. దర్శకుడు మోహిత్ సూరికి మళ్ళీ డిమాండ్ పెరిగింది. హీరోయిన్ అనీత్ పడ్డా సంగతి సరేసరి. అవకాశాలు వెల్లువలా వచ్చి పడుతున్నాయి. ఇంతకీ సైయారా స్పీడ్ ని ఆపే మూవీ వార్ 2, కూలి అవుతాయేమో.


E-PAPER

visit us @ http://e-paper.sooryasena.com



www.sooryasena.com


EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **PALVAI JANAIAH,** PRINTED AT **R K ART PRINTERS,** H.NO. 1-9-277/23/B, VIDYANAGAR, NALLAKUNTA, HYDERABAD-500044, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 2-1-115/3/16/1, MAMILLAGADDA, SURYAPET-508213,NALGONDA DISTRICT, TELANGANA STATE. **EDITOR : PALVAI JANAIAH,**
**RNI. No: TELTEL/2023/85598,** CELL: 9951241048, EMAIL : srptsurya@gmail.com